THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

OFFICIAL REPORT.

Sixteenth day of the Fifth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 13th August 1965

The House met at Half-past-Eight of the Clock.

[*Mr Speaker in the Chair*]

ORAL ANSWERS TO QUESTIONS

RENOVATION OF AHOBILAM TEMPLE

401 –

* 160 (5287) Q —*Sri S Vemayya* (*Buchireddipalem*) —Will hon. the Chief Minister be pleased to refer to the answer given to Question No 756 (4148) on 30-11-1963 and state

(*a*) the amount of subscriptions collected so far towards the renovation of Ahobilam temple in Kurnool district; and

(*b*) whether any amount was spent in connection with the renovation of the temple, if so, the details thereof and the work turned out so far ?

The Chief Minister (*Sri K. Brahmananda Reddy*) —(*a*) Rs 8, 84,598-93.

(*b*) The answer is in the negative

(శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) —ఈసబ్‌స్క్రిప్షన్స్ ఎవరిచేత కలెక్ట్ చేయబడినవి ?

Sri K. Brahmananda Reddy —From the surplus of the temple funds in Andhra area and also from the public etc.

Sri P. Rajagopal Naidu (Tavanampalli) :— Which is the collecting agency ?

Mr. Speaker —There is the Renovation Committee ; on behalf of the Committe these funds are collected.

(శ్రీ ఎ. వాసుదేవరావు (నరసూర్ నగర్) — స్టేటులెవెల్‌లో రినోవేషన్ కమిటీ అంటూ ఏదైనా ఏర్పాటుచేసిందా? చేస్తే దాని విధులు ఏమిటి?

(శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — స్టేటులెవెల్ కమిటీయే గవర్నమెంట్ ఎపాయింట్ చేసింది. అహోబిలం లెంపుల్—పుణ్యక్షేత్రం, ప్రసిద్ధికెక్కిన క్షేత్రము అనిచెప్పి-మళ్లీ రినోవేట్ చేయాలి అని అక్కడ రోడ్ వేయటం, సత్రాలుకట్టటం, గర్భాలయం వగైరా బాగుచేయటం- యీ కార్యక్రమం ఉన్నది.

(శ్రీ పి సుబ్బయ్య (ఎట్టగొండిపాలెం) — 8 లక్షల చిల్లర కలెక్ట్ చేశారని, కాని ఏమీ ఖర్చుపెట్టలేదని అన్నారు. ఎప్పుడు ఖర్చుపెడతారు? చాలా జీర్ణమైనవి ఉన్నవి. ఇటీవలనే మన సంజీవరెడ్డిగారుపోయి అక్కడ కమిటీ మీటింగ్ వేసినారు. ఎప్పటినుండి పునరుద్ధరణ ప్రారంభిస్తారు?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — డబ్బు వసూలు అవుతున్నది. కొంత-రోడ్ల కార్యక్రమం తీసుకొంటున్నారు. తిరుపతి దేవస్థానంవారు కొంత ఖర్చు భరిస్తామన్నారు. వారు సత్రం కట్టిస్తామన్నారు. డస్ట్‌ప్రూఫ్ రోడ్స్ వేయటం, వాటర్ సప్లయి సౌకర్యాలుచేయటం, మొత్తం పునరుద్ధరణ కార్యక్రమం-ఇదంతా ఉన్నది.

Mr. Speaker.— May I inform the House that water supply scheme has been taken up. It is now under progress; perhaps when the answer was received by the Chief Minister he had no information about it and the Tirupathi Devasthanam Committee had taken up the construction of the choultry, they have called for tenders, it is now being finalised and somebody is entrusted with the work of the construction of the choultry which is estimated to cost about Rs. 31 lakhs and for the other works some estimates have been prepared

(శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) — ఇందులో పబ్లిక్‌నుండి వసూలు అయిన మొత్తం ఎంత ఉంటుంది? ఇతర దేవాలయాలలోఉన్న సర్‌ప్లస్ ఫండ్స్ నుండి వచ్చిన ఎమౌంట్ ఎంత ఉన్నది? ఈ రినోవేషన్ విషయంలో ఇంకా ఇతర దేవాలయాలు ఉన్నవని తెలుసుకదా. కాబట్టి అందుకు ఏదైనా ఒక ఫేజ్డ్ ప్రోగ్రామ్ ఉన్నదా? ఈ రినోవేషన్‌కు-ఏదైనా ఒక కండిషన్ ఉండి దానిమీద ఇది ప్రారంభిస్తున్నారా?

(శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — పబ్లిక్ డబ్బు ఎంత ఆ వివరాలులేవు. ఇటువంటి పెద్ద క్షేత్రాలకు, పుణ్య క్షేత్రాలకు జరిగేటటువంటిది, అక్కడక్కడ ఉండే కొన్ని మంచి క్షేత్రాలకు, కామన్‌గుడ్ ఫండ్ తరపునుండి కొంత సహాయం చేయటానికి వీలుంటుంది. మనకు కామన్‌గుడ్ ఫండ్ ఉంటుంది అన్నీ తీసుకోవటం పాధ్యంకాదు అనుకోండి. కొన్ని పుణ్యక్షేత్రాలు తీసుకోవటానికి అవకాశం ఉంటుంది. కొంత సహాయం చేయటానికి అవకాశం ఉంటుంది.

Mr. Speaker :—Further when Mr Venkatramayya was alive he was thinking of some such programme – a five-year programme – which I think he also discussed with the Finance Minister who is also interested in this matter. Unfortunately before the whole thing was finalised he passed away.

(శ్రీ) ఎ. సర్వేశ్వరరావు — దానిని దృష్టిలో పెట్టుకొనే యీ విషయం అడిగాను. వెస్ట్‌గోదావారి జిల్లాలో ఇంకో తిరుపతి —చిన్న తిరుపతి— ఉంది అది దృష్టిలో పెట్టుకొని అడిగాను. ఆ అభిప్రాయం ఏమైనా ఉందా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— నా వద్ద ఆ డిటెయిల్స్ లేవని మనవి చేశాను కాని కొన్ని దేవాలయాలకు సహాయపడాలని ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

Sri Ramachandra Rao Deshpande (Narayankhed) — I would like to know whether there is any Committee for this renovation at the State level and if so the names of the members

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి — అన్ని నేమ్స్ నా దగ్గరలేవు. But it is a very influential committee headed by Dr. N. Sanjeeva Reddy, hon'ble Speaker is an important member of that and there are several others,

(శ్రీ) పి రాజగోపాలనాయుడు :— ఈ కామన్ గుడ్‌ఫండ్ ఉన్నది. దీనిని పంచిపెట్టటానికి ఒక కమిటీ ఉన్నది ఆ కమిటీ రద్దు అయిపోయింది ఇంకోటి కాన్‌స్టిట్యూట్ కాలేదు. అందువల్ల యీ కామన్‌గుడ్‌ఫండ్ పంచిపెట్టటంలో ఆలస్యం జరుగుతున్నది. ఇప్పుడు కమిటీ కాన్‌స్టిట్యూట్ అయి పంచిపెడుతున్నారా?

Sri K. Brahmananda Reddy — I think we will shortly constitute that Committee, Sir.

(శ్రీ) పి. గున్నయ్య (కొత్తూరు) :— అధ్యక్షా, ఇది చాలా పవిత్రమైన దేవాలయము కాబట్టి దీని తాలుకు సమూనా, దాని తాలుకు పవిత్రత తెలుపుతూ ఒక పుస్తకం ప్రింటుచేసి సభ్యులకు వచ్చే అసెంబ్లీలోగా అందజేయటానికి వీలైదా ప్రయత్నం చేస్తారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— చేయవచ్చును. రినోవేషన్ కమిటీవారికి మనవిచేస్తాను.

(శ్రీ) ఎన్. సుబ్బారెడ్డి (బద్వేల్) :— ఆది పవిత్రమైన దేవాలయము. కడపజిల్లాకు చాలా ప్రాముఖ్యత ఉండేది. పడమటి భాగంలో కర్నూలు జిల్లా నుండి కడపజిల్లాకు 15 మైళ్ళు రోడ్ వేస్తే —నెల్లూరు, కర్నూలు, కడప— యీ మూడుజిల్లాలకు సమన్వయంగా ఉంటుంది. అది ప్రజలుగాని, జిల్లాపరిషత్‌గాని చేయటానికి అనుకూలంగా లేదు. ఆ దేవాలయము పవిత్రతను దృష్టిలో పెట్టుకొని ఆ రోడ్ వేయించటానికి అలోచిస్తారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— పలహా బాగానే ఉంది. కాని ప్రస్తుతం కాదండి.

IRON ORE MINED IN THE STATE DURING 1964

102—

* 962 (4190) Q —*Sarvasri M Pitchiah (Payakaraopeta) P. Subbiah, A Ramachandra Reddy (Bhongir)* —Will the hon Minister for Finance be pleased to state

(*a*) the quantity of iron ore mined in our state during 1964 (in tons) suitable for the purpose of manufacturing pig-iron,

(*b*) the quantity therein utilised in our State, and

(*c*) the quantity exported to other States ?

The Minister for Finance (Dr M. Chenna Reddy) —(*a*) 95, 234 99 Tonnes

(*b*) Nil

(*c*) Nil

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు (మైలవరం) :— ఇది అంతా ఎక్స్‌పోర్ట్ చేశారా? ఎక్స్‌పోర్ట్‌చేస్తే, కాకినాడ ద్వారానా? బందరు ద్వారానా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి — బందరుద్వారా ఎక్కువ జరిగింది.

(శ్రీ) ఎ. రామచంద్రారెడ్డి — మన రాష్ట్రంలో ఏమీ వాడటంలేదా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — ఇప్పటికి ఇంకా వాడటంలేదు

(శ్రీ) ఎ. రామచంద్రారెడ్డి :— అవసరం లేక వాడటంలేదా? లేక, ఉపయోగించవలసిన వస్తువుకాకనా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— దానికి సంబంధించిన యూనిట్స్ ఇంకా రాలేదు. అటువంటివి వచ్చినపుడు దానిని వాడతారు.

(శ్రీ) పి. సుబ్బయ్య :— ఒకసారి మంత్రిగారు పిగ్ ఐరన్ ప్లాంట్స్ కొన్ని స్థాపించి యీ ఐరన్ కన్‌సంప్షన్ చేస్తామని చెప్పిఉన్నారు. అటువంటి ఐడియా ప్రభుత్వానికి ఉన్నదా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— ఉన్నదండి. ఏటా ఒక లక్ష టన్నులు ఉత్పత్తి చేయడానికి అని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు లైసెన్సు ఇవ్వబడింది, దానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి, ఇంకో ప్రయివేటు పార్టీకూడ ఆధోనికటి కొత్తగూడెంలోనో; కాకినాడలోనో ఆ ప్రాంతంలో పెట్టాలని ఉంది. అదిపూర్తి అయితే కొంత కన్‌సంప్షన్ ఇక్కడ చేసుకోవచ్చును.

REQUIREMENTS OF IRON IN THE STATE

403—

* 1248 (6196) Q —*Sri A Ramachandra Reddy* —Will the hon. Minister for Finance be pleased to state

(*a*) the quantity (in tons) of iron required for agricultural implements and implements for Government an private building construction every year in Andhra Pradesh,

(*b*) the quantity of Pig-iron required for small and large scale industries, and

(*c*) the quantity (in tons) iron and steel supplied by the Central Government during 1964-65 ?

Dr M Channa Reddy —(*a*) The demand for controlled categories of Iron and Steel under Government Development schemes and for private buildings for construction purposes during 1964-65 was 16,100 (M Tonnes) The demand of controlled and decontrolled categories for purposes of agricultural implements was 16,000 (M. Tonnes) per year.

(*b*) Pig Iron required for large scale industries is 58,000 (Tonnes) and 9,000 Tonnes for small scale industries per annum.

(*c*) The quantity of Iron and Steel supplied under non-agricultural quota is 3,213 (M Tonnes) and 1891 (Tonnes) under agricultural quota

(శ్రీ ఎ. రామచంద్రారెడ్డి — మన అవసరాలకన్నా చాలా తక్కువ సప్లయిచేస్తున్నారు. మన అవసరాలకు సరిపోయినంత సప్లయిచేయక పోవటం వల్ల చాలా పనులు కుంటుపడుతున్నవి. దానికి ప్రభుత్వం ఏమి చేస్తున్నది?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి .— అదనంగా కావాలని, దానికొరకు కేంద్ర ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపటం, వారితో చెప్పటం, ఆ ప్రయత్నం చేయటం జరుగుతున్నది.

(శ్రీ పి. రాజగోపాలనాయుడు:—మనకు ఈ Iron చాలా అవసరమై ఉన్నదిగదా! మన State లో Pig-iron plant పెట్టడానికి ప్రయత్నంచేస్తున్నారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ఇంకో ప్రశ్న సందర్భంలో నేను యిదివరకే మనవి చేశాను. రెండు pig iron plants పెట్టాలనేటటువంటిది జరుగుతూ ఉన్నది.

(శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట):—1964-65 లో మన రాష్ట్రానికి, వ్యవసాయానికి ఎంత యినుము కావాలని కోరడమైంది? కేంద్ర ప్రభుత్వం ఎంత supply చేసినది?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—నేను మొదట యిచ్చిన [illegible] ఉన్నది. 16,000 టన్నులు కోరితే 1891 టన్నులు [illegible]

శ్రీ వి విశ్వేశ్వరరావు —Pig iron plant పెట్టాలని Development Corporation కు యిచ్చామని అన్నారు. ఈ licence ఎప్పుడు యిచ్చారు? ఎప్పుడు production లోకి రావాలని ఉద్దేశించారు? మన రాష్ట్రంలో iron తరుగుఉన్నది. అనేక రకాలుగా కోరినప్పటికీ కూడ దొరకడంలేదు. అందు వల్ల Development Corporation గాని, లేక private party గాని త్వరగా production లోకి రావడానికి ప్రభుత్వంవారు ఏమైన చర్య తీసుకుంటారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —ఈ లైసెన్సులు సెంట్రల్ గవర్నమెంటునుంచి యివ్వబడతాయి. అవి యివ్వబడ్డాయికూడ. ఒక సంవత్సరం పైన దాటిపో యింది. వారు ప్రయత్నాలు చేస్తున్నారు. దానికి తగిన ఏర్పాట్లన్నీ వారు చేసుకొనడం, దానికి మాటిమాటికి ఏమి జరుగుతోంది అనేది వివరంగా పరిశీలన చేసి వారికి ప్రోత్సాహం యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒకటి మాత్రం స్పష్టపరచవలసి యున్నది. ఏమి చేసినా pig iron plant వస్తే అంతా కేవలం మన State కే దొరుకుతుందని అనుకోవడం కూడ సరైనది కాదు అదంతా కూడ Central pool కు పోతుంది. అయినా వాటి అవసరం ఉన్నదని మేము కూడ ఒప్పుకొని తొందర పెడుతున్నాము.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి.—ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం మన అవసరాలకు సరిపోను పంపడంలేదు. ప్రతి సంవత్సరం ఏదో ఉత్తర ప్రత్యుత్తరములు చేస్తున్నాము అంటున్నారు. ఇప్పుడుకూడ అదేవిధంగా అంటున్నారు. ఇన్ని సంవత్సరాలనుంచి ఉత్తర ప్రత్యుత్తరములు చేస్తుంటే సాధించిన అభివృద్ధి ఏమిటి? గత సంవత్సరం కన్న ఈ సంవత్సరం ఎక్కువ చేశారా? ప్రతి సంవత్సరము ఉత్తర ప్రత్యుత్తరములు చేస్తున్నాము అంటున్నారు, ఏమి అభివృద్ధి సాధించారు? ఏమి అభివృద్ధి సాధించబోతున్నారు?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —గౌరవ సభ్యులు చెప్పినట్లు కొంత విసుగ్గానే ఉంటుంది. కొన్నిటిలో తప్పనిసరి అయిపోయింది. Actual figures యిప్పుడు వాదగ్గర available గా లేవు. గాని రెండు మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కొంత పెరుగుతూ ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

Loan to Siris Pharmacy, Vijayawada

404—

* 909 (1530) Q —*Sri V Visweswara Rao* —Will the hon. Minister for Finance be pleased to state.

(*a*) whether it is a fact that the Small Scale Industrial Development Corporation gave a loan to Siris Pharmacy at Vijayawada;

(*b*) if so, what is the amount given;

(*c*) whether the Siris Pharmacy pledged any property; and

(*d*) if so, the value of the property ?

Dr. M Chenna Reddy —(*a*) Yes, Sir.

(*b*) Rs 1,85,000

(*c*) Yes, Sir

(*d*) The firm has pledged fixed assets existing with them valued at Rs. 56,446 and those to be acquired out of the loan amount sanctioned which would work out to the value of Rs 2,46,660 against the loan of Rs 1,85,000 Thus the total value of the assets offered is Rs 3,03,106

(శ్రీ వి. విశ్వేశ్వరరావు —లక్షరూపాయలచిల్లర యిచ్చారని,56,000 fixed assets యిచ్చారని మిగిలినది to be acquired యిచ్చారని చెప్పారు అది acquire చేశారా? ఎవరు acquire చేయబోతున్నారు అనేది వివరంగా చెప్పాలి. ఈయన ఈ corporation లో మెంబరేనా ? అయితే loan ఈ విధంగా తీసుకోడానికి అవకాశం ఉన్నదా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —"To be acquired" అంటే యిది acquisition అనేమాట కాదు ఈ Corporationtionనుంచి loan పోతే ఏ మెషినరీ అయినా కొనుక్కొంటే అది acquired by the party, that will be mortgaged Building కొరకు ఏదైన యిస్తే —building that is going to be construct-d stands mortgaged in advance to the Corporation, that is the objective, and in that way it is being done General rule 75% కన్న ఎక్కువడబ్బు యివ్వము, 100రూపాయల property అక్కడ కనబడ్డది అన్నప్పుడు 75% యివ్వడం 25 % వారు పెట్టుకోవడం అనే పద్ధతిన జరుగుతోంది, రెండవ ప్రశ్న member of the corporation తీసుకోవచ్చునా అని. Member of the Corporation తీసుకోకూడదు అనేదిలేదు

(శ్రీ వి. విశ్వేశ్వరరావు:—"To be acquired" అనేదానికి 100 రూపాయలు ఉంటే 75 వరకు యివ్వవచ్చును అంటున్నారు దీనివల్ల వారు buildings, factory సామానులు, లేకపోతే కొంతభూమి కొనబోతున్నారు అని మంత్రిగారి ఉద్దేశ్యం అయిఉండవచ్చు. I presume like that అది జరిగిందా ? జరిగిన తరువాత ఈ loan యిచ్చారా ? జరగకమునుపే loan యివ్వడం జరిగిందా ?

డాక్టర్. ఎం. చెన్నారెడ్డి.—"Loan releases" కూడ నాదగ్గర date-wise details ఉన్నాయి ఉదాహరణకు 30-10-1963 నాటికి for machinery కి Rs. 30,572/-being 75% of the total amount. అంటే 30,572 రూపాయల వెలగల మెషినరీ కొన్నప్పుడు కార్పొరేషన్ వంతున release అయింది 22,900 రూపాయలు. ఈ basis పైన from 30-10-1963 to 12-7-1964 different amounts release అయినాయి. Out of the sanctioned loan amount of Rs. 1,85,000/- the disbursed amout works out to Rs. 1,49,721/-.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ).— "Managing Director of the Corporation" దానిలోకూడ director గా ఉన్నారా ?

డాక్టర్. ఎం. చెన్నారెడ్డి:— ఉన్నారు అని విశ్వేశ్వరరావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాను.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.— Director గా ఉన్నప్పుడు loan తీసుకోడానికి అవకాశం ఉన్నదా ? Can he use his position and take advantage and take loan ?

డాక్టర్. ఎం చెన్నారెడ్డి — అట్లా తీసుకోకూడదు అని లేదు. ఎవరు తీసుకున్నా under certain rules తీసుకోవాలి. There is the Corporation 15 or 16 people—Government officers and others are there, and the rules are there. Under these rules after careful scrutiny everything is done.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — Government representatives ఈ company directors లో ఉన్నారా ? ఎంతమంది ఉన్నారు ?

Dr. M. Chenna reddy — No Not necessary ఈ loan కొరకు మేము Government directors ను పెట్టము

ESTABLISHMENTS OF SMALL SUGAR PLANTS

405—

* 969 (4400) Q —*Sarvasri M Lakshmana Swamy (Kankhipadu) T. Sanyasi Naidu (Gajapathinagaram) P. Gunniah (Put by Sri P. Subbiah)* —Will the hon. Minister for Finance be pleased to state :

(*a*) whether the Government propose to establish small sugar plants in the State with a capacity of one ton, and

(*b*) if so, the details of the scheme ?

Dr. M Chenna Reddy —(*a*) No, Sir

(*b*) Does not arise

(శ్రీ పి. సుబ్బయ్య — ఇదివరకు ప్రశ్నల సందర్భంలో నంద్యాలలో ఒక Sugar plant పెడతామని, ఆలోచనలో ఉన్నది అట్లా అని చెప్పి ఉన్నారు. ఇప్పుడు 'No' అంటున్నారు ప్రభుత్వం ఏమైన ఆలోచనచేసి చెపుతారా ?

డాక్టర్. ఎం. చెన్నారెడ్డి — నంద్యాలలో ఒక పెద్ద sugar factory కొరకు ఉన్నది. That is what is called a small sugar factory Small sugar factory గవర్నమెంటు పెట్టాలని లేదు. Small sugar factories Khadi Board వారు, All India Khadi Commission వారి funds తో వారి ప్రోత్సాహంతో 20 ఫాక్టరీలు పెట్టాలని ఉన్నది. అందులో నంద్యాలకూడ ఉండి ఉండవచ్చు నేను యివ్వడం చెప్పలేను నాదగ్గర ఉండేటటువంటి సమాచారంలో 10 మాత్రమే పెట్టాలని ఉన్నది. మొదటి instalment లో కృష్ణా, కర్నూలు, వైజాగ్, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, నల్లగొండ, అనంతపురం, చెల్లూరు జిల్లాలు అని ఉన్నది. కర్నూలులో నంద్యాల అయితే కావచ్చుకూడ. దానిని నేను కాదనము. నంద్యాలలో ఒక పెద్ద ఫ్యాక్టరీ కావాలనే proposal స్థానికంగా ఉండే వారి దగ్గరనుంచి వస్తున్నది. ఈ చిన్న ఫ్యాక్టరీలు All India Khadi Commission వారి సహాయంతో పెట్టబడుతున్నవి.

* శ్రీ పి. గున్నయ్య — శ్రీకాకుళం, కడప మొదలైనటువంటి వెనుకబడినటువంటి జిల్లాలలో చిన్న చిన్న industries చాల అవసరం కాబట్టి ఇవి తప్పని సరిగా ఈ ప్రభుత్వం నెలకొల్పడానికి ఏర్పాటు చేయాలి ఈ చిన్నతరహా ఫ్యాక్టరీ కట్టుకోడానికి ప్రభుత్వం ఎంత loan యిస్తున్నది, దానికి అయ్యే ఖర్చు ఎంతో తెలవిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — Khadi Board వారు పెట్టేటటువంటి కార్యక్రమాన్ని మళ్ళీ State Government dupheate చేయడం అంత ఉప యోగంగా ఉండదు అనే ఆలోచనకూడ మనం గమనించుకోవాలి దీనికయ్యే ఖర్చు మొత్తం అంతాకూడ Khadi Commission వారు ఋణంగా యిస్తే ఖాదీబోర్డువారు పెట్టాలి. 20 ఫ్యాక్టరీలు పెట్టాలని వారి అంచనా ప్రకారంగా లక్ష, లక్ష 20 వేల రూపాయలవరకు ఒక్కొక్క ఫ్యాక్టరీకి అవుతుంది.

శ్రీ వంకా సత్యనారాయణ (వెనుగొండ) — ఖాదీబోర్డువారు కొన్ని టికి యిట్లాంటి చిన్న ఫ్యాక్టరీలకు కొంత subsidy యిచ్చారు కొంత loan యిచ్చారు రాష్ట్రంలో ఉన్నటువంటి యిటువంటి ఫ్యాక్టరీల functioning మీద ఎమైన report ఉన్నదా ? సక్రమంగా functioning చేస్తున్నదని ప్రభుత్వానికి అభిప్రాయం ఉన్నదా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — అది ఉన్నది. నిడదవోలులో యిదివరకే ఖాదీ కమిషన్‌వారు నేరుగా నడిపిస్తున్నారు. ఇప్పుడు నూజివీడు, రేపల్లెలో వెట్టేటటువంటివి యింకా production కు వచ్చి, దానియొక్క results ను మనం review చేసేటంత volume లో యింకా results రాలేదు. నిడదవోలుది బాగానే జరుగుతున్నదని కమిషన్ వారి అభిప్రాయం.

Industrial Estates for every Taluk

406—

* 1103 (5233) Q —*Sri P.O. Satyanarayana Raju* (*Kosigi*) —Will the hon Minister for Finance be pleased to state·

(*a*) whether there is any proposal with the Government to have an Industrial Estate in each taluk in our State; and

(*b*) if so, the steps taken by the Government in this matter ?

Dr M Chenna Reddy .—(*a*) No, Sir.

(*b*) Does not arise

శ్రీ వి. విశ్వేశ్వరరావు — మంత్రిగారు 'No' అని చెప్పుతున్నారు. కొన్ని కొన్ని నమితులలో industrial estates ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వారు ఆలోచిస్తున్నారా ? అయితే కృష్ణాజిల్లాలో గన్నవరం, భుంటుపల్లిలో Industrial estates ను ప్రారంభిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — రెండు, మూడు సంవత్సరాలకు పూర్వం మనరాష్ట్రం అంతటా ప్రతిజిల్లాలో అదివరకు ఉండేటటువంటివి కాకుండా rural industrial estates పెట్టాలని department వారు ఆలోచించి అందరికి circulars, జిల్లాపరిషత్ వారికి పంపించడం జరిగింది. ఆ basis పైన కృష్ణాజిల్లాలో గన్నవరంలో పెట్టాలని గౌరవసభ్యులు చెప్పినమాట నిజమే వారు సలహా యిచ్చారు. అంతేకాకుండా District Industrial Seminar జరిగినప్పుడు దానితోపాటు ఘంటసాలలో కూడ ఉచితంగా భూమి దొరికితే ఎందుకు పెట్ట కూడదు అనే మాటపైన చర్చలు జరిగినాయి. అది యదార్థము. నేను ఒప్పు కుంటున్నాను అయితే ఇప్పుడు ఉండేటటువంటి industrialization programme యొక్క tempo ను బట్టి అవసరంగా industrial estates ను పెట్టకుండా industrial areas పెట్టి గవర్నమెంటు land provide చేసి కొనుక్కొని దానిని బాగా develop చేసి, దానికి కావలసినటువంటి సదుపాయాలు చేసి యిచ్చేటటు వంటి కార్యక్రమం ఉంటేనే బాగా ఉంటుంది Buildings కట్టుకొనేదానికి different fianancing institutions ఉన్నాయి వాళ్ళ సహాయం యిప్పించాలి. ఇప్పిస్తే దానివల్ల industrialists కట్టుకుంటారు. పని బాగా జరుగుతుందనే ఆలోచన మొత్తం భారతదేశం అంతటా ఉన్నది మన రాష్ట్రం ఆ విధానాన్నే ఆలోచన చేస్తున్నది.

శ్రీ డి సీతారామయ్య (మదనపల్లి) — ఈ రూరల్ (ఎయిడెడ్) ఇండస్ట్రియల్ ఎస్టేట్సు వున్నవి వాటిని ప్రతి రెవిన్యూ డివిజన్‌కు ఒక్కొక్కటి చొప్పున పెడితే బాగుంటుంది. ఇప్పుడు అక్కడక్కడ ఒక్కొక్క రెవిన్యూ డివిజన్‌లో రెండు మూడు కూడా వున్నవి. కొన్నిచోట్ల అసలు లేవు అలా గాకుండా, ఇకమీదట ప్రతి రెవిన్యూ డివిజన్‌లోనూ ఎయిడెడ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్సుగాని, రూరల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్సుగాని పెడితే బాగుంటుంది ఆ విధంగా ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — రెవిన్యూ డివిజన్ వైజ్‌గా గాని, తాలూకా వైజ్‌గాని, గాకుండా, ప్రస్తుతం ఇండస్ట్రియల్ ఎస్టేట్సు రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోవాలనే నిర్ణయం చేసుకొని, హైదరాబాదు, వైజాగ్, విజయవాడ మొదలైన ముందుకు వస్తున్నచోట్ల పెట్టుకొనడం, అలాగే ఇంకా ఆయా జిల్లాలలో ఎక్కడయినా రెస్పాన్స్ వస్తే అక్కడకూడా గవర్నమెంటు లాండ్‌గాని, ప్రైవేటు లాండ్‌గాని, వున్నదేమో చూడమని ఆ వివరాలన్నీ చూడవలసినదిగా ఆయా జిల్లా కలెక్టర్సును అడగడం జరిగింది. దానికి అవసరమైన రిఫార్వింగ్ ఫండుమకూడా ఏర్పాటుచేసే విషయం ఆలోచించడం జరుగుతున్నది. ప్రతి రెవిన్యూ డివిజన్‌లోను, ప్రతి తాలూకాలోను అని కమిట్ కావడం కాకుండా, రెస్పాన్స్ వస్తున్నచోట ప్రతి చోటకూడా ఏర్పాటు చేయాలనే విధంగా యీ విషయం ఆలోచనలో వున్నది.

శ్రీ వి. వెంకేశ్వరరావు — ప్రభుత్వం యిప్పుడు అవలంభించబోయే పద్ధతి వలన కొంత అయినా నష్టం లేకుండా వుంటుంది. అయితే, యిప్పుడు

వున్న గవర్నమెంటు ఇండస్ట్రియల్ ఎస్టేట్సు అన్నీ కూడా ప్రైవేటు వ్యక్తులకు ధర్మం చేయాలనే పాలసీ తీసుకున్నట్లుగా అనౌన్స్ చేసినట్లు తెలుస్తున్నది. అది నిజమేనా, అయితే ఎప్పటినుండి అమలు చేస్తున్నారు?

డాక్టర్ ఎం. చెన్నా రెడ్డి —ఇప్పుడు అమలు జరుపబోతున్న పద్ధతివలన ప్రభుత్వానికి నష్టమనే ప్రశ్న ఏమీలేదు. Including the actual cost including the interest accrued on the amount that we have to invest - all that will be charged to the industrialists Even then this is going to be very economical and will be a great incentive for the individual industrialist. ఇదివరకువున్న ఇండస్ట్రియల్ ఎస్టేట్సు ధర్మంచేసే కొశ్చన్ లేదు. హైర్ పర్ చేజ్ • సిస్టంపై చేయాలనేది ఆలోచన నిజానికి, గవర్నమెంటుకు జరుగుతున్న నష్టం ఏవిధంగా వుందోకూడా కొద్దిగా మనవిజేస్తాను. సబ్సిడైజ్డ్ షోన్స్‌లో 50 పర్సెంట్ 700 రూపాయిలు రెంట్ వున్నచోట 350 రూపాయిల వరకు గవర్నమెంటుపై పడుతున్నది వీటిపై గ్లామర్ పెరుగుతున్నదికూడా దీనివలన గవర్నమెంటుకు తీరని నష్టం వస్తున్నది అందువలన, వీటన్నింటిని జాగ్రత్తగా ఆలోచించి హైర్ పరిచేజ్ క్రింద, ఇప్పుడు వుండే మార్కెట్ రేట్సును బట్టి ఫిక్స్ చేసి, అమలు జరపాలనే వుద్దేశ్యంతో ఇండస్ట్రియల్ రిప్రజెంటేటివ్స్‌ను సంప్రదించి ఒక నిర్ణయానికి రావడంజరిగిందని మనవి జేస్తున్నాను.

శ్రీ ఎం లక్ష్మణస్వామి —ఇండస్ట్రియల్ ఎస్టేట్సును అమ్ముతామని పేపర్సులో వచ్చింది. అది ఎంతవరకు నిజం?

డాక్టర్ ఎం. చెన్నా రెడ్డి —నేను ఇప్పుడే స్పష్టపరచాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి).— ఇప్పుడు వున్న ఇండస్ట్రియల్ ఎస్టేట్సు సంతృప్తికరంగా పని చేస్తున్నాయా? కొన్ని రామెటీరియల్ లేక మూత పడుతున్నవి. వాటిని రెగ్యులరైజ్ చేయడానికి గాను ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది?

డాక్టర్ ఎం. చెన్నా రెడ్డి —కొంతకాలం క్రిందట ఎస్టాబ్లిష్ అయినవి బాగానే పని చేస్తున్నవి. హైదరాబాదులోని, సనత్‌నగర్‌లో నున్న ఇండస్ట్రియల్ ఎస్టేటు బాగానే పని చేస్తున్నది. అది ఒక షేవ్‌కు వచ్చినది. అట్లాగే విజయవాడ, విశాఖపట్నంలో కూడా. రామెటీరియల్ లేక బాధపడుతున్న విషయం నిజమే. ఈమధ్య మరింత విపరీతంగా తగ్గిపోయినది ఇంతకుముందు 12 కోట్లు వుంటే అది యిప్పుడు ఒక కోటి తగ్గిపోయింది. పన్నెండుకోట్లే సరిపోవనుకుంటే ఒక కోటికి కట్ చేయడం యూ యింటర్నేషల్ మానెటరీ సిస్టంలో తప్పనిసరి అయినది. అయితే యిది ఎకానమీ ఫేజ్ అనే ఆలోచనతో దీనినిమనం సహించవలసి వస్తుందని అనుకుంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం (మాడుగుల):—ఇండస్ట్రియల్ ఎస్టేట్సు అమ్మే సందర్భంలో—ఆ ఎస్టేట్సులో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్సు అని కొన్ని పెట్టారు— ఇప్పుడు కొనబోయే వారికి పనికిరాని, రోడ్డు మొదలైన వి వర్షాట్లు కొన్ని వున్నవి, కొనేవారిపై వీటి ఖర్చులు కూడా, వడ్డీతోపాటు వేస్తారా? రెండవది ఒక బిల్డింగులో కామన్ పార్టిషన్ వాల్స్ వున్నవి. కామన్ వాల్‌లో [illegible]

రిడైయిన్ యింకొకరిదానిలోకి వస్తుంది. గవర్న్‌మెంటు మేనేజ్‌మెంటు వున్నంత కాలం ఫర్వాలేదు, సర్దుకుంటారు, అందువలన సెప్టిక్ టెట్రిన్స్, యితర ఏర్పాట్లు విడివిడిగా చేసి అమ్మే ప్రపోజల్స్ పెట్టడానికి ఆలోచిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్‌కు సంబంధించి అక్కడ పనిచేసే వారికి సహకారం, సహాయం ఎప్పుడూ ఉంటాయి అది గవర్న్‌మెంటు అమౌంట్‌లోకి వస్తుంది ఇంక రోడ్ల విషయం చెప్పారు. మునిసిపల్ లిమిట్సులో దేనికైనా లేబొట్ వేసినప్పుడు ఆ రేట్స్ ఆ లాండ్ యొక్క ఓనర్ పైనే పడుతుంది. రోడ్లు వారికి కూడా అవసరమే గనుక ఆ ఖర్చు వారి పైనే పడుతుంది ఇంక డ్రైనేజి విషయంలో,బొంబాయిలో ఫ్లాట్ సిస్టంలోవున్న విధంగా-అది మనకు అంత అనుభవంలోలేదు. బొంబాయిలోవుంది-కామన్‌గానే వుంటాయి ఆ విధానాన్ని అమలు జరపడానికి ప్రభుత్వం పూనుకుంటుంది. ఆ వివరాలలోనికి నేను యిప్పుడు వెళ్ళవలసిన అవసరంలేదు. వారికి ఏ యిబ్బంది లేకుండా ప్రభుత్వం చేస్తుంది

శ్రీ వేట బాపయ్య (తిరువూరు).—ఈ ఇండస్ట్రియల్ ఎస్టేట్సు మరింత జయప్రదంగా పని చేయాలంటే వీటిలో చాలా మంది టెక్నిషియన్స్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. వారిని మన రాష్ట్రములోనే తయారు చేసుకొనే నిమిత్తం, ఇండస్ట్రియల్ ట్రెయినింగు యిన్‌స్టిట్యూషన్స్‌ను మరింత విస్తృతంగా మన రాష్ట్రంలో ఏర్పాటు చేసుకొనడానికి కేంద్ర ప్రభుత్వం యీ సంవత్సరం ఏమైనా అదనంగా శాంక్షన్ చేసిసదా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—అది చాలా పెద్ద ప్రశ్న చాలా వివరాలకు సంబంధించినది కూడా అయినప్పటికి క్లుప్తంగా చెబుతాను. అటువంటి ప్రోగాం వున్నది. పాలిటెక్నిక్స్‌లో కూడా అటువంటి అవకాశం కలుగజేసుకుంటున్నాం. ప్రత్యేకంగా ఇప్పుడు కొన్ని స్కూల్సు వున్నవి నాలుగవ ప్రణాళికలో దీనిని మరింత పెంపొందించడానికి గాను ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు కూడా అదనంగా ప్రొవిజన్స్ కలుగజేయడానికి ఆలోచిస్తున్నది

శ్రీ పి గున్నయ్య.—పారిశ్రామికాభివృద్ధి విషయం ఆలోచించడానికి ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు డైరెక్టరుగారు వున్నారు, స్టాఫ్ వున్నది. అయితే శాసనసభ్యులకు, యీ యిండస్ట్రీస్ డిపార్టుమెంటుకు ఎవిధమైన సంబంధంలేకుండా వున్నది. దేశంయొక్క అభివృద్ధి పరిశ్రమలపై ఆధారపడివున్న యీ సమయంలో యీ విషయమై మరింత చురుకుగా పనులు జరిగే నిమిత్తం శాసనసభ్యులు, ఇండస్ట్రీస్ డైరెక్టర్, ఆ జిల్లా కలెక్టరుతో ప్రతి జిల్లాలో ఒక కమిటీని ఏర్పాటుచేసి, వారు ప్రతి సంవత్సరం రెండు మూడు సార్లు సమావేశం అయేట్లుగా చేస్తే బాగుంటుంది. ఆ విధంగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—ఈ సలహా మంచిదే. ఇండస్ట్రీస్‌కు సంబంధించి ఎప్పుడు జిల్లా పరిషత్తులో స్టాండింగు కమిటీ వున్నది. వారు చెప్పినట్లుగా యీ విషయంలో మరింత దోహదం యివ్వడానికి శాసనసభ్యులు, యితరులు ముందుకు

వస్తే మరికొన్ని అధికారాలు యీ విషయమై స్టాండింగు కమిటీకి అప్పగించాలని ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ఆలోచిస్తున్నది.

(శ్రీ సి. బాలిరెడ్డి (పులివెందల) —పరిశ్రమలను ఏర్పాటుచేసే విషయంలో కొన్ని కేంద్రాలను ఎన్నుకుంటామని చెప్పారు ముఖ్యంగా ఈ ప్రాంతాలలో విరివిగా వీటిని ఏర్పాటు చేయడానికి గాను ప్రిఫరెన్స్ ఏమైనా యిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —ఈ కేంద్రాలను మేము ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యం.ఆయా జిల్లాలలో రెసోర్స్‌ను బట్టి అక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఈ ప్రాంతాలలో పరిశ్రమలు ఎక్కువగా పెట్టే విషయం ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది.

(శ్రీ పి. రాజగోపాలనాయుడు —ఇండస్ట్రియల్ ఎస్టేట్సులో దుర్వినియోగం జరుగుతున్నదని-సెంట్రల్ కోటాలన్నీకూడ- సి. ఐ. డి. వారు పదిపదిహేనుచోట్ల రెయిడ్‌చేసి పట్టుకున్నారని తెలుస్తుంది అది నిజమేనా, అయితే చెక్ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —చాలా కొరతవున్నప్పుడు దుర్వినియోగం కావడానికి అవకాశాలు, పరిస్థితులుకూడా వుంటాయి. లేవని నేను చెప్పలేను కాని, అవి ఎంతఎత్తున జరుగుతున్నాయో చెప్పడం కష్టం. స్టెయిన్‌లెస్ స్టీలు విషయములో నేను ఇదివరకు యీ హౌస్‌లో మనవిచేశాను- గౌరవసభ్యులు ఎక్కడైనా అట్లా దుర్వినియోగం జరుగుతోందని తెలిస్తే చెబితే స్వయంగా తీసుకువెళ్లి ఆఫీసరులతోనేనా, ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధంగా వున్నానని చెప్పాను. ఒక గౌరవ సభ్యులు అట్లా చెప్పారు, సంతోషం కొన్నిబోరపాట్లు కనబడ్డాయి వెంటనే చర్యతీసుకున్న విషయంకూడ గౌరవసభ్యులకు తెలుసు ఇప్పుడు సెంట్రలువారు చేస్తున్న దాడి రిపోర్టులు మాకుతెలియదు. దుర్వినియోగం కంటె మరొకచోటనుంచి కొంత స్టెయిన్‌లెస్ స్టీల్ తెచ్చివున్న కోటా కంటె ఎక్కువ ఎట్లా వాడారు అనేదివుంది. అది టెక్నికల్‌గా తప్పు అయినా ప్రాక్టికల్‌గా తప్పనిసరి అయిపోతుంది వర్కర్స్‌ను ఫీడ్ చేయడానికి కొంత కొంత తెచ్చుకుంటారు ఇదివరకే డిస్కషన్స్‌లోకూడ మనవిచేశాను.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు —రూరల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్సు విషయంలో మంత్రిగారు గన్నవరం, ఘంటసాలలలో ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశామని చెప్పారు. మరి సెంట్రలు గవర్నమెంటు పాలసీవల్ల దానిని మానేసినట్లుగా అర్థమవుతోంది. మంత్రిగారు బహిరంగసభలో చెప్పారు. ఆ పాలసీ మార్చినప్పటికీకూడ వాటిని ప్రారంభిస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — నేను బహిరంగంగా చెప్పినమాటలు ఎక్కడా రికార్డు కాకపోవచ్చు కాని యీ స్కీములు మొత్తం డిస్ట్రిక్టులలో పెట్టినప్పుడు కృష్ణాజిల్లాలో భూములు ఉచితంగా యివ్వడం కష్టంగా వుండేచోట యిద్దరు వస్తున్నారు. కాబట్టి యిస్తామన్నారు. పాలసీ మారడంలేదు, ఆ వీరయ్యాలతో లోకల్ ఎంట్రప్రెన్యూర్స్ ముందుకువస్తే బిల్డింగు కట్టుకోడానికి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌నుంచి డబ్బుయిప్పించడం-ప్రభుత్వం కట్టివా[illegible]

రెండు తీసుకోడం జరుగుతోంది రెస్పాన్స్ బాగావుండేచోట బిల్డింగ్స్ కట్టుకోడానికి, మెషీన్స్ తెప్పించుకోడానికీ తప్పకుండా సహాయంచేసే కార్యక్రమం ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు తీసుకుంటుంది దానితోపాటు అక్కడ వర్క్‌షాపు పెట్టవలసివచ్చినా ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు పఱాన అడ్మినిస్ట్రేషను చేయవలసివచ్చినా యిబ్బంది వుండదు. ఆస్కీము ఛేంజికావడంవల్ల వారి ప్రాంతంలోమాత్రం యిబ్బంది వుండదు.

శ్రీ కె గోవిందరావు.—ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ వంటివి రాష్ట్రంలో కొన్ని పెట్టబోతున్నారన్నారు ఆంధ్రరాష్ట్రంలో చాలా ముఖ్యమైన పారిశ్రామిక ప్రాంతమైన విశాఖపట్టణంలో అటువంటి ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూటు పెట్టబోవడం లేదని వార్తవిన్నాము. అది ఎంతవరకునిజం?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —అటువంటి నిర్ణయం లేదు.

శ్రీ కె. నర్సయ్య (పొందూరు) —బారువాలో కాయిర్ ఇండస్ట్రీస్‌కు అకస్మాత్తుగా మూసివేయడానికి కారణం ఏమిటి, ఆ ఇన్‌స్ట్రక్టర్సును ఎక్కడైనా అబ్‌జార్బ్ చేస్తారా లేక ఊస్ట్‌చేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —అది యీ ప్రశ్నపై ఉత్పన్నం కాదుకాని నాకు ఆ సమాచారం గుర్తువుంది బారువాలో కాయిర్ ఇండస్ట్రీకి సంబంధించి లాండ్ అక్వయిర్‌చేసి బిల్డింగు కట్టడంజరిగింది కాయిర్ బోర్డుసెంట్రల్ గవర్నమెంటుది వుంది. వారు డబ్బు ఇచ్చారు. కట్టారు. అక్కడ కేవలం ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూటు కాకుండా ఇండస్ట్రీ కూడ నడిపించబడుతోంది. ఆ ప్రాంతంనుంచి గౌరవ సభ్యులు లచ్చన్నగారు కూడ నాకు రిప్రజెంటేషను పంపించారు, పరిశీలన చేశాము. ఆ బిల్డింగు దురుపయోగం చేయకుండా ఇండస్ట్రీ నడుస్తుంది. ఈ ట్రెయినింగులో కార్పెంట్రీ, బ్లాక్‌స్మిత్ మున్నగునవి వేర్పేవారికి అనుభవం వుండేవారిని మంచి జీతాలు యిచ్చి పెట్టడం లేదు అని ఖాల్యుయేషనులో కనబడటంవల్ల అన్నిటికీ సమర్థులైనవారిని ఎక్కువజీతాలు యిచ్చి అనుభవం వున్నవారిని వేసి ట్రెయినింగు యిప్పించాలనే ఆలోచనలో వున్నాము. శ్రీకాకుళం మొత్తానికి అక్కడే పెట్టాలా మరొకచోట పెట్టాలా అనే నిర్ణయం జరగలేదు. అందులో పనిచేసేవారెవ్వరినీకూడ త్రో అవుట్ చేయము, అసెంప్లాయిమెంటు రాదు.

AUDIT OF ACCOUNT BY THE KHADI AND VILLAGE INDUSTRIES BOARD

407—

* 925 (2080) Q.—*Shri A. P. Vajravelu Chetty (Put by Sri Vavilala Gopalakrishnayya (Satlenpalli)*:—Will the hon Minister for Finance be pleased to state:

(a) whether the accounts of the Andhra Pradesh Khadi and Village Industries Board have been audited so far; and

(*b*) if so, whether copies of the Audit Report be placed on the Table of the House ?

Dr M Chenna Reddy —(*a*) The accounts of the Andhra Pradesh Khadi and Village Industries Board from 1955-56 to 1958-59 have been audited by the Chartered Accountants and test audit done by the Accountant General upto 31-3-1963

* (*b*) Reports of the Statutory audit are placed on the Table of the House

(శ్రీ) వి విశ్వేశ్వరరావు :— 1956-59 సంవత్సరాల అక్కౌంట్సు మాత్రమే షేబిల్ మీద పెట్టారు 63 వరకు ఆడిట్ జరిగింది అన్నారు. మనం 65 వ సంవత్సరంలో వున్నాము, అంటే 6 సంవత్సరాల రిపోర్టులులేవన్న మాట. వాటిలో వారిచ్చిన సూచనలు ఏమిటి ? ఆడిటర్ జనరల్ చెప్పినవి ఆడిట్‌లో బయటకు వచ్చాయా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :— ఖాదీబోర్డుకు సంబంధించిన అక్కౌంట్స్ పరిస్థితి అంతమంచిగా లేదనేది నేను అంగీకరిస్తున్నాను. అందులో అక్కౌంట్స్ ఆఫీసరును ప్రత్యేకంగా పెట్టకుండా వుండడం—మొట్టమొదటిసారి మిడిల్ ఆఫ్ 1961 వరకు అక్కౌంట్స్ ఆఫీసరు లేరు అక్కౌంట్స్ ఆఫీసరును ఇప్పుడు పెట్టడం జరిగింది. ఫినాన్షియల్ అడ్వయిజర్, చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసరులను మిడిల్ ఆఫ్ 63 లో ఏర్పాటుచేశాము. పాత అరియర్స్ అన్నీ క్లియర్ ఆఫ్ చేసి, యీ రిపోర్టులు అచ్చు వేయించి అందించడం జరిగింది. మిగతావి ఇప్పుడు జరుగుతున్నాయి 62 నుంచి ప్రతి అక్కౌంటుకూడ రెగ్యులర్‌గా జరుగుతూ, ఇప్పుడు వుండే రూల్సు ప్రకారం ఆడిటర్ జనరల్ ఆడిట్ చేస్తున్నారు ఓల్డ్ అరియర్స్ వరకు ఇప్పుడుఉండే చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసరు, బోర్డువారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని అరియర్స్ సెల్‌కూడ ఏర్పాటుచేసి, చేస్తున్నారు. పూర్తికాగానే తొందరలో హౌస్ ముందు పెడతానని మనవి చేస్తున్నాను.

(శ్రీ) ఎ రామచంద్రారెడ్డి :—గత పది సంవత్సరాలకు సంబంధించి-58 నుంచి 65 వరకు—నాలుగు సంవత్సరాల రిపోర్టులు మాత్రమే పెట్టారు. మంత్రి గారు కారణాలు చెప్పారు 1957 కు సంబంధించినంతవరకు అక్కౌంట్స్ 1961 వ సంవత్సరంలో తయారుచేశారు 1958 వ సంవత్సరానికి 1963లోను 1959 ది 1964 లోను 4-5 సంవత్సరాల వ్యవధి తరువాత తనికీ చేయడంవల్ల ఉపయోగం ఏమిటి? 59 నుంచి యీ నాటివరకు అసలు రాలేదు. ఈ మధ్య ఆఫీసర్సును వేశామంటున్నారు మరి వారు ఏమి చేస్తున్నట్లు ? ఆఫీసర్సు లేనప్పుడు మూడు నాలుగు సంవత్సరాల వ్యవధి తరువాతనైనా తయారుచేశారు. ఆఫీసర్సును వేసిన తరువాత ఇంతవరకు ఒక అక్కౌంటుకూడా రాలేదు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—1956-59 సంవత్సరాలవి ఆరియర్స్ యీ ఆఫీసర్సు వచ్చినతరువాత క్లియర్ చేశారని మనవి చేశాము. 1959-60 అక్కౌంట్స్ ఆడిట్ చేయడం జరుగుతోంది. 58 నుంచి 59 వరకు నాలుగు సంవత్సరాలవి

* Printed as appendices at the end of the debates.

అక్కౌంటింగ్, ఆడిటింగ్ యివన్నీ పూర్తయి రిపోర్టు సమర్పించానని మనవి చేశాను. అది ఇప్పుడు వచ్చిన స్టాఫ్ చేయడం— 63 తరువాత ఆడిటర్ జనరల్ చేస్తున్నారు 63-64 అక్కౌంట్స్ ఇప్పుడు ఎక్కౌంటెంట్ జనరల్ ఆడిట్ చేస్తున్నారు. సెప్టెంబరు 63 తరువాత అక్కౌంట్స్ అప్‌టుడేట్‌గా వున్నాయి. ఆడిటింగుకు కొత్తగా అక్కౌంటెంటు జనరలుకు ఎజెన్సీ డివైస్ అయింది కనుక 63-64 వి చేస్తున్నారు 64-65 వి కూడ యీ సంవత్సరం పూర్తి అయితే అప్‌టుడేట్ అవుతాయి.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— మంత్రిగారు చూచే ఉంటారు— ఆడిట్ రిపోర్టులో ఒకచోట 7-10-6193 లో — 'When our assistants called on at the Board office, all the statements were not kept ready and we were requested to take up the audit on the plea that the statements would be furnished in due course The audit had to be discontinued for want of trial balance sheets" అని వ్రాసారు మరొకచోట "Entries of cash book have not been checked there No trial balance sheet has been struck No attempt has been made to prepare the periodical income and expenditure on accounts and balance sheets అని వ్రాసారు, ఇంకా మరొక రిపోర్టులో The bills are no" countersigned అన్నారు, నేను sample కు చదివాను. వాటికి responsibility fix చేసి ఏమైనా action తీసుకుంటారా? ఎదో అయిపోయింది, ఎదో ఖద్దరు కదా అని వదలి పెడతారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — Irregularities ఉన్నాయి, నిజమే. విశ్వనాధంగారు చూపించింది కూడా మచ్చుకే, ఆడిట్ రిపోర్టులో objections ఉంటాయి, Accounts సరిగా లేవని మొదటనే మనవిచేసాను ఖద్దరు బోర్డు అని ఉపేక్ష వహిస్తారా అన్నారు. అట్లా ఉపేక్ష వహించకుండా అపేక్షతోనే పరిశీలన చేస్తాంఅని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (మిడ్తూరు) — 1959 వరకు ఉన్న books ఇచ్చారు వీటిని చదివి లాభం లేదని తెలుస్తోంది, Opening లోనే ledger గురించి ఈ విధంగా చెప్పారు; "Many of the opening balances were not brought forward. In certain cases even revenue items have not been brought forward from previous year Revenue accounts have not been closed in the income and expenditure account for the previous year ledger book. The log book has not been produced to us for our verification We draw your attention in our report for the year ended 31-3-1957 on page 9 under the topic of log book and regret to note that steps have not been taken so far in that direction." In the face of this, it is unneces ary to go through the other portions As Mr Viswanatham pointed out, will the Government try to fix the responsibility on the person .. ..

Mr. Speaker:— If they are existing in some cases in the name of fictitious persons, some people have taken away and if they want to proceed against any person, that person would not be existing.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఆ విధమైన loans ఇచ్చిన వారిపై respons.-bility fix చేసి action తీసుకుంటారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అయ్యపరెడ్డిగారు, విశ్వనాధంగారు చెప్పిన దానికి సప్లిమెంటు చేసారు లోన్స్ ఇచ్చినవారు చెప్పరంభే తీసుకోవడం పొరపాటు, ఖాదీ బోర్డులో చాలా అన్యాయంగా జరిగిందని బాధతో అంగీకరిస్తున్నాను. రెండు సంవత్సరాలుగా పంచాయతీ సమితులకు అప్పగించి వారి పర్య వేక్షణ ఉంటుందనే సంతృప్తితో ఇది చేయడం జరుగుతోంది, విశ్వనాధం గారు సెలవిచ్చినట్లు loan ఇచ్చే agency ఎందుకు fictitious personsకు ఇచ్చారు, వారిపై చర్య తీసుకుంటారా అంభే—The staff which has indulged in wrong accounts are not keeping proper accounts and all that I can not give a straight assurance but as far as possible under the rules whatever that can be done we will try our best

Mr Speaker —Even if I give one hour, I do not think I will be doing justice so far as this is concerned In view of the statement made by the Minister for Finance, I think we can wait for some time and then see .. .

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మా అభిప్రాయం చెప్పనివ్వండి, గురజాడ అప్పారావుగారి మాటలు అమలు జరుగుతున్నాయి.

Mr Speaker —This seems to be a very important question. I will allow

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నేను ప్రశ్న వేస్తేనే important అంభే ఎట్లా ? మిగతా వారు అయితే unimportant అవుతుందా ?

Mr. Speaker —It also happens by accident

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Accidents అయినా ఎన్నోసార్లు జరిగితే అలవాటు అయిపోతుంది తమ దృష్టికి ఒక పాయింటు తీసుకువస్తున్నాను, వారు ఎవరిని విచారణ చేస్తారండి.

Mr Speaker —That may be with the hon Member but not with me

Sri Vavilala Gopalakrishnayya —In the absence of proper information and explanation and recort books, we have to call for further information at every stage from the staff. When the concerned staff has resigned or is dismissed or transferred the new person is in the post. He is not in a position to explain the correct nature of the transaction At every stage we have to counter difficulties and even small items have taken a long time to settle ఏమైనా ఇబ్బంది వస్తే రిజిగ్నేషన్ ఇస్తారు. లేకపోతే డిస్మిస్ చేస్తారు, transfer చేస్తారు. ఎవరికి ఇచ్చారో వారు fictitious, ఆ మనుష్యులు లేరు. సెక్రటరీ రిజిగ్నేషన్ ఇచ్చాడు, కాగితాలు ఇవ్వలేదు మాకు ఇచ్చిందాకా ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ బోర్డు accounts రావు. హైదరాబాదు ఖాదీబోర్డువే ఇచ్చారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డుకు సంబంధించినవేవీ అనుకున్నాను, ఇవి హైదరాబాదు ఖాదీబోర్డుకు సంబంధించివని.

Mr. Speaker .What has the hon Minister got to say

Dr M Chenna Reddy —What he has added is only additional points, how that should be done, whether that particular member of the staff is present or has ret red or has been dismissed It is a matter which I cannot straightaway say Under the rules, whatever that is possible ————After all there are certain irregularities will be done. On that point there is doubt and dispute How those irregularities have to be dealt with and how they should be examined, how the responsibility has to be fixed, can be possibly fixed is a matter which has to be examined indetail I may add the Estimates Committee of this House is already in possession of the subject Last year a few months back I saw some of the officers were preparing to appear before the Estimates Committee and in that way I think that report of the Estimates Committee would be very helpful and it might help the Government to take further action We can wait That report might help us in solving the problem

మిస్టర్ స్పీకర్ :—హైదరాబాదు ఖాదీబోర్డు, ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు విషయం.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —ఖాదీబోర్డు ఇదివరకు హైదరాబాదులో ఉన్నది, ఆంధ్ర ఏరియాలో మరొక రకంగా పనిజరిగేది, ఒక Act ప్రకారం integrate అయి ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు statutory body గా ఏర్పాటైనది, వావిలాలగోపాలకృష్ణయ్యగారు చెప్పినది కరక్టే. హైదరాబాదు ఖాదీబోర్డు accounts submit చేయబడ్డాయి

(శ్రీ) కె. రాజమల్లు (చెన్నూరు) —Khadi and village Industries Board క్రింద మనకు కనిపించే industries ఖాదీ ఒక్కటే. దంపుడు బియ్యంవంటివి వున్నా ఏమీ లాభంలేకపోతున్నది. ఖాదీ ఉత్పత్తి ఒక్కటి మాత్రం ఉంచి మిగతా వాటికి loans ఇవ్వడం మానివేయడానికి ఆలోచిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఇది కూడా ఆలోచించవలసిన విషయమే, ఖాదీబోర్డు భవిష్యత్తు ఏ విధంగా ఉండాలనేది ఆలోచనలు చేస్తున్నారు. ఖాదీ కమిషన్ అధ్యక్షులు (శ్రీ)ధేబర్ భాయిగారు హైదరాబాదునకు 17, 18 తారీఖులలో దయచేస్తున్నారు, అప్పుడు ముఖ్యమంత్రిగారితోను నాతోను ఖాదీబోర్డు వారితోను చర్చలు జరుపుదామని కార్యక్రమం పెట్టుకున్నారు, అపుడు చర్చించిన తరువాత ఏమి మార్పులు చేస్తామో చెప్పగలము

(శ్రీ) పి. సుబ్బయ్య :—1958-59 statement ప్రకారం hand pounded rice కు ఇచ్చింది రు. 79,497 లు, దానికి కమిషన్ రు. 10,529 లు, ఇట్లా కమిషన్ ఇస్తూంటే ఆరు సంవత్సరాలలో మొత్తం amount write off చేయవలసిన పరిస్థితి ఉంది, 90% కేసులలో అక్కడ ఉండవు, ప్రభుత్వం ఆలోచించి run అవుతుంటే వాటికి ఇచ్చి మిగతా వాటికి లేకుండాచేసి తదితరమైన వాటికి వచ్చేట్లు చేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఈ item క్రింద నేను ఏమీచెప్పలేను, ఖాదీబోర్డు చేస్తున్నా, పరిశ్రమలశాఖ సంస్థలుచేస్తున్నా, క్రొత్తవాటికి ఇచ్చేటప్పుడు జాగ్రత్తగాఇవ్వాలని పాతవాటినుంచి చేవట్టుకోవాలనే ఆలోచనతోనే జరుగుతోంది.

శ్రీ వంకా సత్యనారాయణ.—అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాల చక్కగా సమర్థవంతంగా చెప్పారు ఒక సంవత్సరము నేను ఒక విషయం మంత్రిగారికి వ్రాశాను. ఒకాయన బెల్లం తయారుచేస్తానని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డునుంచి 20 వేలు రూపాయలు తెచ్చుకుని తణుకు తాలూకా కాపవరం గ్రామంలో కాబూలీ వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు. Specific cases సంవత్సరం క్రిందట మంత్రిగారి దృష్టికి తెచ్చాను. ఇంతవరకు action తీసుకోలేదు. ఖాదీ బోర్డు మంత్రిగారికి లొంగిపోయిందా, మంత్రిగారు ఖాదీ బోర్డుకి లొంగి పోయారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —అధ్యక్షా నేను అంతకోపంగా అనబోయే మాట కాదు నాకు అంతకోపంరాదు. వారు యిచ్చినటువంటి specific case గురించి గవర్నమెంటు ఏమీచేయలేదనడం సరికాదు. తొందరగా జరగలేదంటే అది వేరే విషయం. వారు చెప్పినదానిని దయచేసి ఒక చీటిద్వారా అందజేస్తే నేను వీలయినంతవరకు pursue చేసి సమాచారం అందజేస్తాను

శ్రీ ఎన్. సుబ్బారెడ్డి (బద్వేలు) —లోన్సు యివ్వడంలో అన్యాయాలు జరుగుతున్నాయని 200 రూపాయలు చేతం యిచ్చి ఆడిటరును పెడితే ఆఫీసు మాదిరిగానే చేస్తున్నారు. దానిని చూసి ప్రజలందరు మమ్ములను తిడతారు. అట్టి పరిస్థితులలో చాలా పరిస్థితులున్నాయి. అవి దృష్టిలోపెట్టుకొని న్యాయం జరిగేటట్లు చూడాలి.

మిస్టర్ స్పీకర్.—సుబ్బారెడ్డిగారు, ఆ పరిస్థితులనుగురించి సలహాచెప్పండి.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —వారు ఏమి చెప్పారొనాకు అర్థం కాలేదు.

శ్రీ టి. పాపారావు (కటకం):—అధ్యక్షా. దేశర్ ఖాయి వస్తారని మంత్రిగారు చెప్పారు. ఆయన వచ్చినప్పుడు ఖాదీ కమీషను ఖాదీ బోర్డు రెండుగా ఉండడంవల్ల ఉత్పత్తి దెబ్బతింటుంది కాబట్టి ఖాదీ కమీషను ఖాదీ బోర్డులో include చేసి అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —ఇదికూడా చాల సమంజసమైనది. Different agencies ఉన్నాయి. శ్రీకాకుళంలో ఉత్పత్తి అయే పొన్నూరు ఖాదీ డైరెక్టుగా తీసుకొనిపోతారని చెప్పారు. రెండు agencies ఉండకూడదని వారు చెప్పినదది సరియైన ఆలోచన దేశర్ ఖాయి వచ్చినప్పుడు వారితో కొంతమంది interest ఉన్న శాసన సభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి discuss చేయడానికి వీలవుతుందేమో చూస్తాను I am not giving any assurance

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు ఎప్పుడూ assurance లేకుండా మాట్లాడతారనే నమ్మకం ఉంది.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—అది అర్థంచేసుకున్నందుకు చాల సంతోషం. నేను చెప్పిన విధముగా ఒక ప్రత్యేక స్థితిలో మీరందరు యిక్కడ సెషన్‌లో ఉన్నారు కాబట్టి కావలసిన ఏర్పాటు చేస్తున్నామని మంచితనంతో ఒక మాట చెప్పగానే వారు తమ సహజమైన కోపాన్ని ప్రకటిస్తున్నారు.

(శ్రీ పి గున్నయ్య —ఖాదీ బోర్డువారు రకరకాల సొసైటీలు పెట్టడంవల్ల డబ్బు దుర్వినియోగం అవుతోందని అందరికీ తెలుసును, అధ్యక్షా ఉత్పత్తి పెంచడానికి బోర్డు నియమించారు. ప్రతి జిల్లాలో వెయ్యి ఎకరాలు ప్రత్తి పండించడానికి ఆ రైతులకు కొంత బహుమతులు యివ్వడానికి రైతులకు ఉత్సాహం యివ్వడానికి ఖాదీ బోర్డు ద్వారా ప్రభుత్వం ఏమయినా ప్రయత్నం చేస్తారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి.—ఇప్పుడు ఖాదీ బోర్డుకి ఉండే రూల్సు objectives దృష్టిలో పెట్టుకొని ఆరకంగా చేయడానికి యిబ్బంది ఉండదు. వారు అట్లా చేస్తున్నారు

(శ్రీ కె. రాజమల్లు.—దంపుడు బియ్యానికిచ్చే loan బందు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —నేను పోయిన ప్రశ్న సందర్భంలో చెప్పాను ఈ అభిప్రాయం మేము ఖాదీ బోర్డు వారికి చెబుతాం. వారు కూడా ఖాదీ కమిషనుకి ప్రాసుకుంటారనుకుంటాను.

(శ్రీ వి. రామారావు (చేవెళ్ల):—ఖాదీ బోర్డు వారు లెదర్ సొసైటీలకు యిచ్చేది చాల తక్కువగా ఉంది. మోడల్ లెదర్ బోర్డును ప్రభుత్వం నిర్మించారు దానిని చేపట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ఒక unified agency క్రింద యిచ్చే పద్ధతి గురించి ఆలోచన చేసేటప్పుడు ఈ ప్రశ్న వస్తుంది.

(శ్రీ టి. పాపారావు.—అధ్యక్షా, నన్న ప్రత్తి ఉత్పత్తికి శ్రీకాకుళం కొండ ప్రత్తి చాలా ముఖ్యం. అక్కడ కొండ ప్రత్తి గింజల ఉత్పత్తి చాల తక్కువ ఉంది. కృష్ణా జిల్లా నుండి గుంటూరు జిల్లా నుండి తెచ్చిన ప్రత్తివల్ల మాలు fine గా రావడం లేదు. వేగంగా మెత్తపడి చిరుగుతున్నాయి. అందువల్ల ప్రభుత్వం కొంత సబ్సిడి యిచ్చి దంపుడు బియ్యమునకు యిచ్చిన దానిలో మంచయివ యిచ్చికొండ ప్రత్తి ఉత్పత్తి చేయడానికి ప్రయత్నంచేస్తారా.

డాక్టర్ ఎం చెన్నారెడ్డి.—అధ్యక్షా, ప్రత్యేకమైన ఒక authority కూర్చొని ఎక్కడ పండుతాయని చూడాలి అది ఖాదీ బోర్డుకి పెట్టడం మంచిది గాదు. Agriculture Department చేస్తే బాగుంటుంది. వారి సలహా Agriculture Department కి పంపిస్తాము.

(శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (మైదారం).—మంత్రిగారి ధోరణి చూస్తే ముఖ్య సూత్రాలను మరచిపోతున్నారు. అవకతవకలు జరిగితే సరిచేయాలి గాని అసలు స్కీమునే abolish చేస్తామనడం సరికాదు. దంపుడు బియ్యానికి స్వస్తి చెబుతామనడం సరియైన పద్ధతికాదు. ముఖరర్ విచారణ చేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—అధ్యక్షా, దంపుడు బియ్యం, మంచివి కావని చెప్పేమాట కాదు. లోన్సు యిచ్చే సిష్టం వల్ల జరిగిన సంగతులు అక్కడక్కడ రెండు మూడు తలవిచ్చారు. Coordination గాని control గాని లేకపోవడం వల్ల అక్కడ దంపుడు లేదు, బియ్యంలేవు, మనుష్యులులేరు. అపద్ధతి లేకుండా చేయాలని ప్రభుత్వం ప్రయత్నం.

HANDLOOM WEAVERS COLONY IN MULUGU TOWN

408—

* 917 (1929) Q —*Sri K Raghavulu* (Put by Sri A Sarveshwar Rao) —Will the hon Minister for Finance be pleased to state

(*a*) whether it is a fact that the houses constructed by the Government, for Handloom Weavers Colony in Mulugu town, Mulug taluk, Warangal district during 1959-60 have collapsed;

(*b*) if so, the number of houses constructed together with the amount of expenditure incurred therefor, and

(*c*) the name of the contractor who constructed the said houses ?

Dr M Chenna Reddy —(*a*) & (*b*) Of the 50 houses constructed at a cost of R 1,72,797-50 the roofs of 17 houses having A C. sheet were blown off and broken intopieces.

(*c*) 40 houses by Shri D Ratnam and 10 houses by Shri A Chandraiah

(శ్రీ ఎం రామగోపాలరెడ్డి :—Construction లో ఉండే defect వల్ల ఎగిరి పోయిందా గాలి రావడం వల్ల ఎగిరి పోయిందా ?

మిస్టర్ స్పీకర్ :—కంట్రాక్టర్ల defect.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —Defect ఏమీ కాదు. General గా గాలి తుఫాను రావడం వల్ల ఎగిరిపోయాయి.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, ఈ houses occupy చేశారా; మనుష్యులుండగానే కప్పులు ఎగరి పోయాయా! రిపేరు చేయడానికి చర్య తీసుకుంటారా !

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఇవన్నీ occupy అయినాయి. గాలివల్ల రేకులు ఎగిరిపోవడం జరిగింది దాని repairs కోరకు a sum of Rs 8,500 యితర funds నుంచి divert చేయడానికి పర్మిషను యివ్వబడింది.

(శ్రీ ఎ రామచంద్రారెడ్డి —ప్రభుత్వయాజమాన్యాన కడుతున్న కాలనీ అన్నిటికి ఇదే గతి పడుతున్నది. భువనగిరి తాలూకా పోచంపల్లి గ్రామంలోను గజ్వేలులోను ఇదేగతి పట్టింది. కంట్రాక్టర్పుకు ఆఫీసర్లు కట్టబెట్టినందువల్ల యిది జరిగిందని భావించవచ్చా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —అధ్యక్షా, ఒక లక్షా ఎనభై అయిదు వేల రూపాయలతో కడితే మామూలు తుఫానుకు గాలివల్ల కొద్ది రేకులు మాత్రమే ఎగిరిపోతే మళ్లీ ఎక్కడెక్కడ వేయించాలో చెప్పలేము గాని జవర్తగా sweeping గా చెప్పడం భావ్యం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ సర్వేశ్వరరావు — వారు రిపేమెంట్ చేయనందువల్ల, లేక కెపాసిటి సరిగా లేనందువల్ల ఈ స్కీమును తీసువేస్తున్నట్లు అర్థం చేసుకోవాలా? రిపేమెంట్ - ఇవన్నీ చూసే కదా మనం ఇచ్చేది. అటువంటప్పుడు వారికి షెల్టర్ క్రియేట్ చేయాలి తక్కువ ఖర్చుతో కలుగచేయాలనే ఉద్దేశం వున్నప్పుడు ఈ స్కీము ఎత్తివేయటానికి కారణం ఏమిటి ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి — వీవర్స్‌కు హెల్పఫుల్‌గా వుండటానికి ఇప్పుడు వుండే స్కీము - two-thirds is loan and one third is grant Two-third loan is charged at 4 1/2 percent , Instead of giving as grant, they are giving as loans. దానివల్ల 25 సంవత్సరాలలో రిటరన్ చేయాలంటే 15 రూపాయలనుండి 18 రూపాయల వరకు అవుతుంది. అంతేకాదు, కన్‌స్ట్రక్షన్‌కు, దానితోపాటు బావికిగాని, డ్రెయిన్‌కు గాని, ఇతర ఎక్విప్‌మెంట్స్‌కు గాని ఇన్‌స్టెడ్ ఆఫ్ గివింగ్ గ్రాంట్ దె ఆర్ గివింగ్ యూజ్ ఎ లోన్, ఆలండియా హాండ్‌లూమ్ బోర్డుకు నెలకు 50 రూపాయలు సంపాదించుకొనే చేనేత కార్మికుడు నెలకు 15, 18 రూపాయలు ఇవ్వలేడు కనుక మోడ్ ఆఫ్ ఇన్‌స్టాల్‌మెంట్స్ 30 సంవత్సరాలు పెట్టాలని, మిగిలిన ఎమినిటీస్‌కు instead of treating it as a loan treat it as a grant అని కూడ మేము చెప్పాము. The State Government has issued orders The loan has to be recovered and recoveries, as you know, Sir, involve and imply several difficulties.

Co-operative Weavers Housing Colony Project

409—

*1185 (5699) Q *Sri A. Sarveswara Rao* —Will the hon. Minister for Finance be pleased to state

(*a*) whether the Evaluation Committee had urged the Government to defer the execution of the Co-operative Weavers Housing Colony Projects as some lapses had been noticed ; and

(*b*) if so, what are those lapses and whether he Government took a decision to defer the execution of the Project and the reasons there for

Dr M Chenna Reddy : (*a*) & (*b*) : The State Evaluation Committee reviewed the progerss made in the recovery of loans advanced to the Weavers Co-operative Societies for construction of Housing Colonies. As the Weavers Co-operative Societies were unable to repay the loan instalments in majority of cases, and in few cases there were very low repayment, it was decidedthat no fresh schemes of Housing Colonies for Weavers should bestarted.

Mr Speaker. Let us take up the Short Notice Question

శ్రీ జి. సూర్యనారాయణ (రామతీర్థం) — సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన అనేక ప్రశ్నలు అనేకం వున్నాయి. అవి అన్నీ ప్రతిరోజూ పోతున్నాయి.

మిస్టర్ స్పీకర్ — సమాధానాలు లైబ్రరిలో వుంటాయి. One set of answers is here on the table of the Secretary.

(శ్రీ) వి. రామారావు — సోషల్ వెల్ ఫేర్‌కు సంబంధించిన ప్రశ్నలు చివర పెట్టటం అన్యాయం హరిజన వెల్‌ఫేర్ అనేది మన రాష్ట్రానికి ఎంతో అవసరం. అవి మధ్య అయినా వుండాలి లేదా ఆ ప్రశ్నలు మొదట వుంచే ఇంకా బాగుంటుంది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — ఒక రోజు ముఖ్యమంత్రిగారి నుండి, మరుసటి రోజు క్రింది నుండి ప్రశ్నలు వుంచే బాగుంటుంది. ఆ సంగతి ఇదివరకు చెబితే ఆలోచిస్తామన్నారు అది ఆలోచిస్తే బాగుంటుంది.

Mr. Speaker:—We will think of it in the next session, not in this session because printing of questions is all over If the hon Members want I can reverse the order and take up questions from the end

Sri K. Brahmananda Reddy:—That is one suggestion I would like to give another suggestion As in the case of Parliament, you can have two Ministers' questions on each day, for instance. we are sitting for six days in a week and you can allot questions for 2 Ministers each day, so that every Minister knows when his question will come up in the Assembly

Mr. Speaker:—That is possible only if sufficient number of answers have been received from the departments That is the trouble At present we are putting about 20 questions a day, for which answers have been received Now, if questions of 2 Ministers only are to be put, answers for all 20 questions pertaining to the Ministers should have been received in the office But we do not have the answers.

Sri K Brahmananda Reddy:—Questions are coming up For instance, the Finance Minister had about 15 questions and I had more than 12 questions. Therefore, if you want you can put another Minister also, and there is no objection. Otherwise, more important questions may be left out, if not those of the Social Welfare alone

Mr Speaker:—For 5 or 6 important questions Members go on putting supplementaries.

Sri K Brahmananda Reddy:—Apart from the importance of the question, you can divide the questions between the Ministers, if it is convenient

(శ్రీ) కె. రాజమల్లు:— హైదరాబాదు ప్రభుత్వం వున్నప్పుడు రోజుకు ఇద్దరు ముగ్గురు మినిస్టర్స్ ప్రశ్నలు వుండేవి ఆ ప్రశ్నలు కూడా ఫలానా రోజు వస్తుందని తెలుపబడేది మెంబర్‌కు రెండు మూడు ప్రశ్నలు కంటె ఎక్కువ అవకాశం ఇవ్వబడేది కాదు. ఇక్కడ అలా కాకుండా ఎన్ని ప్రశ్నలయినా ఎలా చేయటం జరుగుతున్నది. కనుక దానికి లిమిట్ పెట్టండి. రోజుకు ఇద్దరు ముగ్గురు మినిస్టర్స్ ప్రశ్నలు వచ్చేట్లు చేయండి. అంతేగాక బిజినెస్ కూడ ఎప్పుడు ఏది వుంటుందో మేము ఇక్కడికి వచ్చేవరకూ మాకు తెలియటం లేదు.

కనుక అవి కూడ ఒక నెల ముందే నిర్ణయించి మెంబర్లకు తెలియచేస్తే బాగుంటుంది, లోక్‌సభలో అలా జరుగుతున్నది హైదరాబాదు గవర్న్‌మెంటులో జరిగింది. ఇక్కడ కూడా అలా జరిగేటట్లు చూస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్.—లోక్‌సభలో వున్న ప్రాక్టీసుకు, ఇక్కడఉన్న ప్రాక్టీసుకు చాలా వ్యత్యాసం వుంది. లోక్‌సభలో మెంబర్స్ ప్రశ్న పంపించేటప్పుడే ఫలానా తేదిన ఆన్సర్ చేయాలని ఒక డేట్ ఫిక్స్‌చేసి పంపుతారు. ఇక్కడ 7, 8 సంవత్సరాలవరకు కూడా రాకుండా పోతే ఏమి ఉపయోగంగా వుంటుంది?

శ్రీ కె రాజమల్లు —హైదరాబాద్ గవర్న్‌మెంటులో ఫలానా తేదిన సమాధానం రావాలంటే అలాగే వచ్చేది ఇప్పుడు ఎందుకు రావటంలేదు?

మిస్టర్ స్పీకర్ —అప్పటి ప్రభుత్వం చాలా ఎఫిషియంట్‌గా వుండేది. ఇప్పటి ప్రభుత్వం అంత ఎఫిషియంట్‌గా లేదు.

శ్రీ పి. గున్నయ్య —310 మంది సభ్యులు నెలవారి కొన్ని ప్రశ్నలు పంపిస్తుంటే కొన్ని వేల ప్రశ్నలు అవుతాయి. తమరు గంట టైమ్ ఇస్తున్నారు. అది చాలదు కనుక ఇంకో గంట ఎక్కువ చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందేమో. రోజుకు ఇద్దరు ముగ్గురు మంత్రుల ప్రశ్నలు వుండాలంటే ఇక మిగిలిన మంత్రులు పైకి వెడతారు. మంత్రులందరు తమరు వుంటేనే ఈ శాసనసభ దేవేంద్రలోకంలా వుంటుంది. అప్పుడే మంత్రులందరూ తమ సమక్షానికి హాజరు అవుతారు.

మిస్టర్ స్పీకర్ —మీరు చెప్పిన సలహా బాగానే వుంది గున్నయ్యగారూ, ఎసంబ్లి నెలరోజులు కాక రెండు నెలలు కూర్చుంటే ఇంకాబాగుంటుంది. ఆన్సర్స్ సరిగా వస్తుంటే ఆర్డర్ రివర్స్ అయినా రోజుకు ఇద్దరు ముగ్గురు మంత్రుల ప్రశ్నను తీసుకున్నా. సప్లిమెంటరీలు వేయటానికి అవకాశం వుంటుందేమో అది కావాలంటే ఆలోచించవచ్చు.

పండించిన పంటను యీ Societies ద్వారా విక్రయించడానికి, ఆ విక్రయించిన సొమ్మును వారు తీసుకున్న అప్పుకు adjust చేయడానికి ఏర్పాటు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము వారు కూడా దాని మీద బాగా ఆలోచిస్తున్నారు సెప్టెంబరు మాసములో ఢిల్లీలో conference పెడుతున్నారు. దానిని విస్తృతము చేయాలని పటిష్టము చేసి చక్కగా పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలనే ఉద్దేశముతో conference పెడుతున్నారు మన ఉద్యోగస్తులు వెళ్లుతున్నారు-దాని నిర్ణయాలను మనము అమలుపరుస్తాము-ఇప్పటికి అన్ని జిల్లాలలో ప్రవేశపెట్టాము. అన్ని గ్రామాలలో చేయాలంటే చాలా కాలము పడుతుంది, దానిని విశ్వ

(Mr. Speaker in the Chair)

నాధముగారు గమనించాలని కోరుతున్నాను తరువాత ఎరువుల విషయం కూడా చెప్పారు మనం ఈ సంవత్సరం హెచ్చుగా ఎరువులు యిమ్మని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాం. మాకు 6 లక్షల టన్నులు ఎరువులు యివ్వండే ఈ స్థాయిని మేము నిలబెట్టుకోలేమని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చి మీరు సకాలంలో మాకు కావలసిన ఎరువులు యివ్వకపోతే రాబోయే సంవత్సరంలో యితర రాష్ట్రాలకు పంపించేటటువంటి stocks తగ్గిపోయే ప్రమాదం వుందని కూడా చెప్పాం. ఈ మధ్యనే మన ముఖ్యమంత్రిగారు అక్కడకు పోయి మాట్లాడి వచ్చారు. కేంద్ర ప్రభుత్వం వారు కూడా హెచ్చుగా యిస్తామని వాగ్దానం కూడా చేశారు. కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసినటువంటి allot చేసినటువంటి ఎరువులు వస్తే కొంత వరకు ఈ సమస్యను పరిష్కరించుకోగలమని మనవి చేస్తున్నాను. మీరు యే లెక్కల ప్రకారం 7 లక్షల టన్నులు ఆహారం యితర రాష్ట్రాలకు పంపించేందుకు ఒప్పుకున్నారు? యిక్కడ ప్రజలకు అన్యాయం చేసి ధాన్యం అంతా యితర రాష్ట్రాలకు పంపుతున్నారు అని గోవిందరావుగారు చాల తీవ్రంగా విమర్శించారు. ఈ విషయం మేము చాలా జాగ్రత్తగా దృష్టిలో పెట్టుకొన్నాము. యిక్కడ ప్రజలకు అన్నంలేకుండా యితర రాష్ట్రాలకు పంపించాలనే ఉద్దేశం ఎవరికీ లేదు. తరుగు జిల్లాల్లో రానున్న గడ్డు మాసాల్లో ఆహార సమస్య కొంత చెడిపోయేటటువంటి ప్రమాదం వుందని మనం యిక్కడ 1 లక్ష 10 వేల టన్నులు buffer stocks పెట్టాలను కొన్నాం ఆ విధంగా stocks పెట్టకపోతే వ్యాపారస్తులను control చేయలేము యిప్పటికే ప్రభుత్వం దగ్గర 70 వేల టన్నులు వుంది. ప్రతి నెల కూడా తరుగు జిల్లాలకు కావలసిన ధాన్యాన్ని మిగుల జిల్లాల నుంచి పంపించే యేర్పాటు చేస్తున్నాం. కాని కేరళకు ఎందుకు పంపుతున్నారు అని అడిగారు. అక్కడ deficit వుంది. మనకు కావలసిన అవసరాలు పోయి మిగతా ధాన్యాన్ని అక్కడకు పంపించే అవకాశం వుంది. అక్కడకు పంపించే ధాన్యాన్ని యిక్కడే పెట్టకుంటే దానివల్ల రైతులు బాధపడతారనే విషయం కూడా ఆలోచించాలి. Free market కు వదిలివేస్తే ధరలు విపరీతంగా పెరుగుతాయి. అందువల్ల ఈ zone పెడుతున్నారు, ఈ zone యందు మీకు అయినా నమ్మకం వుండా మీరు బాగా నిర్వహించగలరా, smuggling ఆపగలరా అని అనేక విషయాలు గురికించి ప్రస్తావించారు. ఆ ఉద్దేశంతోనే మేము యేర్పాటు చేశాము.

Check post లో జరిగేది అన్యాయం అని చెప్పారు. వాళ్లసైనకూడా మేము traps ను వేసి వాళ్ళనుకూడా శిక్షించడానికి ప్రయత్నం చేస్తున్నాం. తరువాత ఈ Food-grains Corporation ద్వారా borders లో వున్నటువంటి జిల్లాలలో వున్నటువంటి surplus ను అంతా పంట కాలంలోనే చేతిలోకి తీసుకుంటే ఆ సరుకులు వ్యాపారస్తులచేతికి పోవు. ఆ వ్యాపారస్తులు దాన్ని యితర రాష్ట్రాలకు పెచ్చుధరకు అమ్మడానికి వీలు వుండదనే వుద్దేశంతో ఈ Food Grains Corporation పెట్టి border జిల్లాలలో వున్నటువంటి సరుకులను ముఖ్యముగా చిన్న producers దగ్గర వున్నటువంటి surplus ను పంట కాలంలోనే తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నాం మరి ఆ పార్టీవారు కేరళకు ఎందుకు పంపుతున్నారని చెప్పవచ్చు కాని ఆ పార్టీవారికి సంబంధించిన సభ్యులు కేరళలో ఏమి ఉపన్యాసాలు యిస్తున్నారో అదికూడా ఆలోచించాలని కోరుతున్నాను కాంగ్రెసు ప్రభుత్వం ఈనాడు అక్కడో ఉపన్యాసం యిక్కడో ఉపన్యాసం యిచ్చేదానికి వీలులేదు, పంపించకూడదని యిక్కడ చెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యివ్వడం లేదని చెప్పేటటువంటి విమర్శ మాకు సాధ్యంకాదు అధ్యక్షా! మేము జాగ్రత్తగా మనే మన అవసరాలకు కావలసిన ధాన్యాన్ని యిక్కడ మనం పెట్టుకొని ఎంతవరకు మనం యితర రాష్ట్రాలకు పంపించగలము అనేది దృష్టిలో పెట్టుకొని పంపుతున్నాం తరుగు జిల్లాల సంగతి ప్రతిరోజు కలెక్టర్లతో సంప్రదింపులు చేస్తూ అక్కడకు కావలసిన సరుకులను పంపించడం జరుగుతోంది. మరి విశాఖపట్టణానికి మీరు ధాన్యాన్ని ఎందుకు free గా వదిలిపెట్టడంలేదు అని అడుగుతున్నారు. అక్కడ ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్న సమాచారం ప్రభుత్వానికి అందింది అటువంటప్పుడు అక్కడ మిల్లర్లవద్ద గాని వ్యాపారస్తులవద్ద గాని వున్నటువంటి ధాన్యాన్ని అంతా ప్రభుత్వం స్వాధీనం చేసికొని ఒక క్రమబద్ధమైన పంపిణీద్వారా ఆ ధాన్యాన్ని ప్రజలకు న్యాయమైన ధరలకు దొరకునట్లు చేయవలెననే ఉద్దేశంతో ఈ ధరలను అదుపులో పెట్టేటటువంటి కార్యక్రమం చేపట్టాంగాని లేకపోతే దీన్ని పెట్టవలసిన అవసరం లేదు. హైదరాబాదుకు ఎందుకు మీరు free గా ధాన్యాన్ని పదలడంలేదు అని రంగా రెడ్డిగారు ప్రశ్నించారు. ఉస్మాన్ గంజికి పోతే అక్కడ అన్నీ కనపడతాయిగాని బియ్యంమాత్రం కనపడవని చెప్పారు. ఆ పరిస్థితి మేము చేశాం అధ్యక్షా! డిశంబరులో యిక్కడ ఒకప్రకటన చేసి తద్వారా వున్నటువంటి 15 జిల్లాలలో free trade ను పెడితే Hyderabad పట్టణంలో ఫిబ్రవరి మాసంలోనే బియ్యం లేకపోయిన పరిస్థితికూడా మనము మరిచిపోకూడదు స్వేచ్ఛా వ్యాపారం పెడితే ఈ వ్యాపారస్తులు ఈ జిల్లాలనుంచి borders కు తీసుకుపోయి అక్కడనుంచి యితర రాష్ట్రాలకు తీసుకుపోయి అక్కడ పెచ్చు ధరలకు అమ్మేదానికి ఉపయోగించుకున్నారు ఇక్కడ ప్రజల అవసరాలు వారు గుర్తించలేదు అధ్యక్షా, అందువల్ల పరిస్థితి విషమిస్తుందని ముందుగానే తెలిసికొని ఒకచోటనుంచి మరొకచోటకు పోయేదానికి కొన్ని ఆటంకాలు పెట్టి borders కు తీసుకుపోయి అక్కడనుంచి యితర రాష్ట్రాలకు పంపించేదానికి వీలులేకుండా చేయడానికి మేము పూనుకున్నాం. అందువల్ల పరిస్థితి యీ నాడు అదుపులో వుంది. అక్కడక్కడ కృత్రిమముగా [illegible]

బియ్యము కావాలని మిల్లర్లపై బడి ఒకటి, రెండు రూపాయలు హెచ్చుగా యిచ్చినటువంటి పరిస్థితులు వుండవచ్చు. అటువంటి విషయాలు కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు వాళ్ళపైన కేసులు పెట్టి వాళ్ళను అనేక విధాల శిక్షించడము జరుగుతోందని చెప్పి మనవి చేస్తున్నాను. తరువాత ఆంధ్ర ప్రభుత్వము అశ్రద్ధ వల్ల మచిలీపట్టణములో వేలకు వేలు టన్నుల ఎరువులు చెడి పోయాయని శ్రీ శర్మగారు చెప్పారు ఎవరు వారికి ఈ information యిచ్చారో తెలియదు గాని యిది చాలా పొరపాటు మన స్వాధీనంలో వున్న ఎరువులకు ఏమి జరుగలేదు. అక్కడ కేంద్ర ప్రభుత్వం వారి స్వాధీనంలో వున్న ఎరువులు పడవలలోంచి బయటకు తీసుకు వచ్చేటప్పుడు కొన్ని పడవలు వర్షంవల్ల తడిసి కొంత నష్టం వచ్చిన మాట వాస్తవమే, కాని ఆ నష్టానికి మన ప్రభుత్వానికి ఏమాత్రం సంబంధంలేదు మన స్వాధీనంలో వున్న ఎరువులను జాగ్రత్తగా దాన్ని సరిగ్గా పంపిణీ చేసేదానికి ప్రయత్నం చేస్తున్నాం ఈ ఎరువులను adulterate చేస్తున్నారని శ్రీ అయ్యపరెడ్డిగారు చెప్పారు అదికూడా ప్రభుత్వ దృష్టికి వచ్చింది ఎక్కడో గుంటూరులో పొల్లూరులో ఒకచోట అమ్మోనియం సల్ఫేటులో మామూలు ఉప్పు కలపగా పట్టుకొని కేసుపెట్టి చర్య తీసికోవడంకూడా జరిగింది అంతేగాదు ఎవరు అయినా ఈ ఎరువులను adulterate చేసినప్పుడుగాని హెచ్చు ధరకు అమ్మినప్పుడుగాని వారిపైన గట్టి చర్యలు తీసికోడానికి ఈనాడు మనకు అన్ని హక్కులు, అన్ని అధికారాలు వున్నాయి. ఆ విషయాలను మన జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్లు, యితర డిపార్టుమెంటువారు జాగ్రత్తగా చూస్తున్నారు గౌరవ సభ్యులు raise చేసిన అన్ని విషయాల గురించి చెప్పాను యింతకంటే నేను చెప్పవలసిన అవసరం లేదు Statutory rationing, foodgrains monopoly ని control పెట్టడం ఈ విషయాల్లోకూడా ప్రభుత్వానికి ఏమాత్రం బేధాభిప్రాయం లేదు. Food-grains corporation ను దానికొరకే స్థాపించామని మనవి చేస్తున్నాను, తరువాత అయ్యపురెడ్డిగారు ఈ statistics లో ఏవో పొరపాటులు వున్నాయని చెప్పారు. దానికి ప్రస్తుతం నేను సమాధానం చెప్పేటటువంటి స్థితిలోలేను. వారి దగ్గర నుంచి పుస్తకాలను తీసుకుపోయి యింకో సందర్భంలో ఆ వివరాలగురించి యిక్కడ చెపుతాను. మనం యిచ్చినటువంటి figures లో production మనం చేసే నీటి సప్లయిపైన, మనం యిచ్చినటువంటి ఎరువులపైన, మనం రైతులకు యిచ్చినటువంటి అప్పులపైన ఆధారపడి వుంటుంది. అంచువల్ల production target అంటే మనం ఒక potential create చేస్తున్నాం దేశంలో, ఆ potential figure గా వుండవచ్చు, కాని actual production వచ్చినప్పుడు దీనికి దానికి తేడా వుంటుందని తమందరికి తెలిసిందే, మనం ఎన్ని విధాల కృషి చేసినా పంట అనేక seasonal condtitions పైన, pest attack పైన, వాతావరణంపైన ఆధారపడి వున్నటువంటి విషయం తమందరికి తెలుసు అందువల్ల ఆ figuresకు ఈ figuresకు ఎంతవరకు తేడావుందో ప్రస్తుతం చెప్పలేకుండావున్నాను కాని దాన్నికూడా పరిశీలన చేస్తామని ముఖ్యంగా మనవిచేస్తున్నాను Population control విషయం వారు చాలాగట్టిగా చెప్పారు. Health Minister గారు అప్పుడులేరు యిప్పుడువచ్చారు.

population control కు birth control కు ఎటువంటి భేదం చేయాలో వారు ఎక్కడో ఒక ప్రకటనలో చెప్పారు. దానినిగురించి నేను చెప్పవలసిన అవసరం లేదు. ఏమైనా ఈ ధాన్యం వ్యాపారం విషయంలో వ్యాపారస్తులకు స్వేచ్ఛ యిస్తున్నాం అనే వాదం సరియయింది మాత్రంకాదు వాళ్లపైన ఎన్ని విధాల కట్టుదిట్టాలు పెట్టాలో అన్నివిధాల కట్టుదిట్టాలు చేస్తున్నాం. కాని లక్షలాది వర్తకులనుంచి ఒక్కసారిగా అన్నీ స్వాధీనం చేసుకోవడంగాని, వాళ్లపైన కేసులు పెట్టి న్యాయంగా ప్రవర్తించేట్టు చేయడంగాని ఎదికూడా సాధ్యంకాకపోవచ్చు అనేటటువంటి విషయం. ప్రభుత్వం చేసేటటువంటి కార్యక్రమం పెద్ద వ్యాపారస్తులకు వాళ్ళు చేసేటటువంటి దుర్మార్గాలకు సహాయ పడుతుందని లేకపోతే వాళ్ళు చేసేదానిని అరికడుతుంది అనే విషయం నేను యిచ్చిన figures వల్ల బాగా అర్థం అవుతుంది అందువల్ల యింతకంటే ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదని మనవిచేస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎన్. ప్రసాదరావు —అధ్యక్ష, మనం ఈ ఆహార సమస్యయొక్క తీవ్రతను 3 వారాలుగా చర్చిస్తున్నప్పటికి ప్రభుత్వం గమనించనట్టుగామాత్రం— యిప్పుడు మంత్రిగారి ఉపన్యాస ధోరణినిబట్టి-అర్థం కావడం లేదు. మన దేశ 'ఆహార పరిస్థితి' విషయం వచ్చినప్పుడు మన రాష్ట్రం సంగతి కొందరు చెప్పారు. మొత్తం దేశంసంగతి కొందరు చెప్పారు కాని మొత్తంమీద చెప్పాలంటే—మన రాష్ట్ర పరిస్థితి ప్రస్తుతం ఏ విధంగా వుందో తెలుసుకోడానికి అవకాశాలు లేకపోతే త్వరలోనే ఆ తెలిసే పరిస్థితులు ఏర్పడబోతున్నాయి రాయలసీమలో కరువు వచ్చిందని కాంగ్రెసు పార్టీ వాయకులే ప్రకటనలు చేస్తున్నారు. ఈ సంవత్సరం రాయలసీమలో ఎటువంటి పరిస్థితులు ఏర్పడతాయోనని అందరికీ చాలా ఆందోళనకరంగానే వుంది. ఆదే విధంగా విశాఖపట్టణం జిల్లా సంగతికూడా మనందరికీ తెలుస్తూనే వుంది. ఆకలి యాత్రలు ప్రారంభమౌతున్నాయి. అదే విధంగా ఖమ్మం జిల్లాలోకూడా ఈ సంవత్సరం చాలా గడ్డుపరిస్థితి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి మనది మిగులురాష్ట్రం అనే పేరుతో మనకు ఆహార కొరతలేదు అని చెప్పి మంత్రివర్గం ఒక వైఖరి తీసుకుంటోంది. మన రాష్ట్రం మిగులు రాష్ట్రం ఏ కారణాలవల్ల అయింది, మనకు నిజంగా ఎంత మిగులుతోందీ అనే వివరాలలోకి నేను పోదలచుకోలేదు. కాని ప్రస్తుతం మన రాష్ట్రంలో వున్న పరిస్థితులను, వ్యవసాయంలో జరుగుతున్న మార్పులను ప్రజల దృష్టికి ప్రభుత్వం తీసుకు రాకపోయినట్లయితే ప్రజలను మోసం చేసినట్లు వౌతుంది మన రాష్ట్రంలో వ్యవసాయం—ఇతర అభివృద్ధిచెందిన దేశాలతో అవసరంలేదు—కనీసం మన దేశంలోవున్న కొన్ని యితర రాష్ట్రాలతో నైనా, వ్యవసాయంలో మిగులు రాష్ట్రంగా చెప్పబడుతున్న రాష్ట్రాలలోనికైనా వెళ్ళబోతుందా లేదా అనేది మనముందున్న సమస్య మన రాష్ట్ర ప్రభుత్వంవారు ఎప్పుడు చెప్పినా 'మనది మిగులు రాష్ట్రం కాబట్టి మనం ఆహారం విషయమై ఆలోచించవలసిన అవసరం లేదు' అని చెబుతున్నారు. బహుశా అది ఇంతవరకూ సాధ్యమయిందేమో కాని యికముందు మాత్రం సాధ్యంకాదు మొత్తందేశంలో వున్న యితర రాష్ట్రాలతో పోలిస్తే మనం వెనకబడిపోతున్న చరిత్ర ఈవాడు జరుగుతోంది. బహుశా మంత్రిగారికికూడా ఈ విషయాలు తెలుసు. 1950-51లో

మన రాష్ట్రం per capita yield లో అన్ని రాష్ట్రాలకంటే ముందు వున్న మాట వాస్తవం. మరి ఈనాడు ఆ రకంగానే వుందా? మన రాష్ట్రం ఈనాడు నాలుగవ రాష్ట్రంగా దిగజారిపోయింది పది సంవత్సరాలక్రితం మనకు ఏ advantage position అయితే వుందో ఆ position నిలబెట్టుకోవలసిన మనం చాలా హీనస్థితికి ఎందుకని దిగజారిపోవలసి వచ్చింది? ఇప్పుడు మద్రాసులో ఎకరానికి 1074 పౌన్ల ఆహార ధాన్యాలు పండుతున్నాయి. మైసూరులో 1220 పౌన్లూ, కేరళలో 1189 పౌన్లూ, మన రాష్ట్రంలో 1185 పౌన్లూ. ఇదే 10 సంవత్సరాలకు పూర్వం చూస్తే మన రాష్ట్రంలో 918 వుంది; మిగతా చోట్ల 800ల పైచిలుకు వుంది ఆహార ధాన్యాల విషయంలో మనది చాలా మిగులురాష్ట్రం అని చెప్పే ప్రభుత్వం ఈ పది సంవత్సరాల కాలంలో మనరాష్ట్రం ఎందుకు దిగజారిపోతోంది అని నేనడుగుతున్నాను. బహుశః యింకో పది సంవత్సరాలలో per capita yield లో మన రాష్ట్రం చాలా హీనస్థితికి, అన్నిటికంటే హీనస్థితికి దిగజారిపోయే ప్రమాదం వుంది అంతేకాదు. ఒకవేళ వారికి అర్థం కాకపోతే మరో రకంగా కూడా మనం పరిశీలించవచ్చు. దేశంలోవున్న మొత్తం రాష్ట్రాలు అన్నీకూడా వెనుకబడిన రాష్ట్రాలు కావచ్చు ఆ రాష్ట్రాలలో జరుగుతున్న అభివృద్ధి ప్రమాణం అయినాసరే మన రాష్ట్రం నిలబెట్టుకోలేక పోతోంది ఇప్పుడు దాదాపు per capita yield లో 50-51 కి, 60-61 కి మధ్యలో మధ్యప్రదేశ్‌లో 117 శాతం పెరిగింది. బీహారులో 110 శాతం, ఒరిస్సాలో 74 శాతం, గుజరాత్‌లో 57 శాతం, మహారాష్ట్రంలో 57 శాతం, మద్రాసులో 55 శాతం, ఉత్తర ప్రదేశ్‌లో 54 శాతం, పంజాబులో 45 కేరళలో 41, మైసూరులో 39, ఆంధ్ర ప్రదేశ్‌లో 29 శాతం. The increase in the per acre yield మన రాష్ట్రంలో ఏ విధంగా జరుగుతోందో మనకు తెలుసు. Highest 117 వుంటే మన రాష్ట్రం 11వ స్థానానికిపోయి, 29 శాతానికి దిగిపోయింది బహుశః కొన్నాళ్ళకు increase అనేది మన రాష్ట్రంలో అగిపోయినాగాని ఆశ్చర్యంలేదు. మన రాష్ట్రంయొక్క అభివృద్ధి—మిగులు రాష్ట్రంగా మన ప్రభుత్వం మాటిమాటికి గర్వంగా చెప్పుకుంటోందో—ఈ లెక్కలన్నీచూస్తే మన రాష్ట్రాన్ని తరుగు రాష్ట్రంగా తయారుచేయడానికీ, మన రాష్ట్రం కూడా భారతదేశానికి ఒక గుదిబండగా తయారుకావడానికి యిక్కడి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలన్నీ ఉపయోగపడుతున్నాయని నేను మనవి చేస్తున్నాను. ఇది ముందుకూడా మన రాష్ట్రం మిగులు రాష్ట్రంగా చెప్పి ప్రజలను మభ్యపెట్టవద్దని నేను మనవిచేస్తున్నాను భారత దేశంలో వున్న మొత్తం ఆహార పరిస్థితియొక్క తీవ్రత ముఖ్యంగాని, మన రాష్ట్రంలో 4 లక్షల టన్నులు మిగిలినాయి, 8 లక్షల టన్నులు మిగిలినాయి, 7½ లక్షల టన్నులు procure చేశాము —ఈ లెక్కల ప్రసక్తిలేదు బహుశః ఒక్క season కు కూడా, ఒక్క unfavourble season కు కూడా మన రాష్ట్రం ఆహార పరిస్థితికి తట్టుకోలేదు. ఈ సంవత్సరం జరిగే తీవ్రపరిమాణాలకు తట్టుకోలేదు. తట్టుకోగల పరిస్థితిని తట్టుకోగలదా? రాష్ట్ర ప్రభుత్వం దగ్గిర buffer stocks వున్నాయా? వుంటే అవి కొన్ని వేల టన్నులు వుంటాయేతప్ప. లక్షలోపే తప్ప లక్షకు పైనకాదు.

ఏదైనా అవాంతర పరిస్థితివస్తే తట్టుకోలేనటువంటి మన ఆహారపరిస్థితి దేనికి ఉపయోగపడుతుందా అని నేనడుగుతున్నాను. కేంద్రానికి యిస్తామన్న 7, 8 లక్షల టన్నులు యివ్వగలమా? రాష్ట్ర ఆహార శాఖలో జరుగుతున్న పరిణామం —దేశంలో వున్న యితర రాష్ట్రాలు నడచిన సడకలోకూడా మనం పోవడంలేదు ఈ వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించడం అవసరం గుర్తించిన తరువాత తీసుకోవలసిన చర్యలగురించి ఆలోచించాలి. ఇది గుర్తించకపోతే, ఏ చర్యలూ తీసుకోవలసిన అవసరం లేకుండా ఒక complasency అనేది ఈ ప్రభుత్వానికి అందుతుంది, దీనివల్ల మన రాష్ట్రంకూడా ఆహార సమస్యలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొంటుంది మన రాష్ట్రంలోనేకాదు, మొత్తం భారతదేశం అంతా వారి పార్టీయే అధికారంలో వుంది. భారత దేశంలో ఆహారధాన్యాల కొరత అనేది వున్నదని మనకు మొదటినుంచీ తెలుసు ప్రభుత్వం ఆహార సమృద్ధిని సాధిస్తామని కేంద్ర ప్రభుత్వం, ఆ ప్రభుత్వంలోవున్న మంత్రులు, ముఖ్యంగా ఆహారశాఖా మంత్రులు ఎన్నో వాగ్దానాలు చేశారు మొదటి ప్రణాళికలో మీరు వాగ్దానాలు చేశారాలేదా? స్వయంసమృద్ధిని సాధిస్తాం అన్నారాలేదా? ఒకసారికాదు, కొన్ని వందల, వేలసార్లు చేసివుంటారు. రెండవ ప్రణాళికలో చేశారాలేదా, మూడవ ప్రణాళికలో చేశారాలేదా? దాని లక్ష్యాలలోనే ప్రవేశారు—నూరు మిలియన్ టన్నులు పండితే మన దేశం స్వయంసమృద్ధి అవుతుంది అని ప్రవేశారు. మరి మూడవ ప్రణాళికలో మీరు చేసిన వాగ్దానాలు విఫలం అయినతరువాత—విఫలం అయిందా కాలేదా అనే విషయం నేను చెప్పనక్కరలేదు, మన శాసనసభ ఈ సమస్యను ఎంత తీవ్రంగా యిన్ని రోజులబట్టి చర్చిస్తున్నది అంటేనే ఆ విషయం తెలుస్తుంది. మన శాసనసభ మొదలైన దగ్గరనుండి ప్రధానమైన సమస్య ఆహార సమస్యగానే మనం చర్చిస్తున్నాం. దీన్ని చర్చిస్తూ వుండడాన్నిబట్టే భారతదేశంలో ఆహార సమస్య అనేది పరిష్కారం కాలేదని అర్థం అవుతుంది స్వయం సమృద్ధికి కనీసం దరిదాపుగానైనా చేరామా అని నేనడుగుతున్నాను స్వయం సమృద్ధికి మనం ఒక అడుగుదగ్గరకు చేరినామా, లేక దూరంగా పోయినామా అని ఆలోచించండి ఆహారం విషయంలో భారతదేశం స్వయం సమృద్ధిని సాధించడానికి ప్రభుత్వ విధానాలవల్ల రోజురోజుకూ దూరంగా పోతున్నామేతప్ప దగ్గరకు రావడంలేదు మన ప్రభుత్వంవారిలెక్కలు, వారి targets, వారు సాధించినటువంటి ఫలితాలు యివన్నీ మనకు తెలుసు. భారతదేశం మొత్తంగా చూసినట్లయితే ఆహార పరిస్థితి రోజురోజుకూ తీవ్రం అవడానికి, మన ఉత్పత్తి లక్ష్యాలను మనం చేరుకోలేక పోతున్నాం. ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోలేకపోవచ్చు, కనీసం ఒక ప్రణాళికా కాలంలో సాధించిన అభివృద్ధికన్నా వచ్చే ప్రణాళికా కాలంలో అంకకంటే కొంచెం, ఒక్క రెండుపాళ్ళు ఎక్కువ, సాధిస్తే మనం సంతోషించవచ్చు. కాని అది రోజురోజుకు దిగజారిపోవడం మన కళ్ళతో చూస్తున్నాం. మొదటి ప్రణాళికా కాలంలో 57 6 మిలియన్లనుంచి 65.8 మిలియన్లకు పెంచారు. రెండవ ప్రణాళికా కాలంలో 65 8 నుంచి 78 మిలియన్లదాకా యిది వచ్చింది. మొదటి ప్రణాళికలో 17 per cent, రెండవ ప్రణాళికలో 18 per cent. కు

ప్రభుత్వముయొక్క సమర్థతను చెప్పుకోవాలంటే మూడవ ప్రణాళికలో జరిగింది ఇంకా చక్కగా చెప్పుకోవచ్చు అధ్యక్షా, అసలు ఈవేళ నిరుడు సంవత్సరంలో భారతదేశంలో ఎంత ఆహారధాన్యాలు ఉత్పత్తి అయినాయని అడుగుతున్నాను. నూరు మిలియన్ల టన్నులు భారతదేశానికి target గా వేశారు మూడవ ప్రణాళికలో కూడా అది సాధించలేకుండాపోతున్నాము అని ప్రభుత్వము అంగీకరించింది, మరి ఎంతసాధిస్తామని చెప్పుతున్నారు ! 90 మిలియన్ల టన్నులు సాధిస్తారా ? 92 అని కొంతమంది చెప్పారు, 95 అని కొంతమంది చెప్పారు కాని, వాస్తవం చెప్పాలంటే, నేను చెప్పేదికాదు కేంద్రమంత్రి చెప్పినదానిని ఆధారంచేసుకొని చెప్పుతున్నాను. మన భారతదేశంలో 80 మిలియన్ల టన్నులు కంటె ఎక్కువగా ఆహారధాన్యాలు పండడంలేదని మన Irrigation మంత్రి గారైన కె ఎల్ రావుగారు వ్రాశారు అంటే 76 మిలియన్ల టన్నులు మూడు ప్రణాళికాకాలంలో మొదట్లో ఉంటే, చివరకు వచ్చేటప్పటికి 80 మిలియన్ల టన్నులకు పెరిగింది, అంటే 5 సంవత్సరాల కాలంలో 4 per cent పెరిగింది. First Plan లో 17 per cent, Second Plan లో 16 per cent, Third Plan లో 4 per cent పోని seasonal conditions వల్ల one per cent అటో, ఇటో అయిందని అనుకోవచ్చు. పోనీ, ప్రభుత్వంలో బాగా ఆశాజనకంగా ఉన్నటువంటివాళ్ళు, optimists చెప్పినదాని ప్రకారంగాకూడా ఇది 90 మిలియన్లకంటె పెరగదు చాలామంది 85 టన్నులు అంటున్నారు. ఇండాకా అయ్యపురెడ్డిగారు చెప్పారు. ఆ లెక్కల గారడీలోకి నేను పోదలచుకోలేదు కాని, ప్రభుత్వముయొక్క లెక్కలలోనే ఒక మిలియన్ టన్నులు అంటే వారికి అసలే లెక్కలేదు. అందులో 10 మిలియన్ల టన్నులు అన్నా కూడా వారికి లెక్కలేదు 98 మిలియన్లు టన్నులు అని కానేపు వంద టన్నులు అని కానేపు, ఇదేమైనా ధాన్యమూ లేకపోతే ఇంకేమైనా లెక్కలా ? కాని భారతదేశంలో తిండిపెట్టడం అనేది ప్రభుత్వము అచ్చుపుస్తకాలలో వేసే లెక్కలనుబట్టి మాత్రం సాధ్యంకాదు. మీరు ఈ విషయాన్నికూడా అంగీకరిస్తున్నారా అని అడుగుతున్నాను ఈ మూడు ప్రణాళికల కాలములో ఒక ప్రణాళికనుంచి మరొక ప్రణాళికలోపల ఆహారధాన్యాలయొక్క ఉత్పత్తి రేటు పెరిగిపోతున్నదనేది అంగీకరిస్తారా, తగ్గుతూఉన్నదని అంగీకరిస్తారా ? తగ్గుతూ ఉన్నదని అంగీకరించాలంటే మీకు కష్టంలేదు కాని మేము చాలాకష్టపడుతున్నాము, ఆహారసమస్యను పరిష్కరించడానికి మేము ఎంతో బాధపడుతున్నాము అని ఎన్నిప్రకటనలు చేసినప్పటికి, దానివల్ల నిష్ప్రయోజనము. ప్రజలు వాస్తవంగా అనుభవించే బాధలన్నీ వారికి సాధ్యమే కాని అసెంబ్లీలో మనము మాట్లాడుకొనేటప్పుడు, ప్రభుత్వ లెక్కలలో మాట్లాడుతాము. కాని ఆ లెక్కలలో ఉన్నటువంటి పస ఏమిటో మనముకూడా తెలుసుకొనేతప్ప, ప్రభుత్వము ఇప్పుడైనా బాహాటంగా ఈ ఆహార స్వయంసమృద్ధి సాధించే విషయంలో ; నీసం ఆహార ఉత్పత్తి రంగంలో పురోగతిని సాధించడానికి వారు ఏ పద్ధతిని అనుసరించదలచుకొన్నారో ఆలోచించడానికి సమగ్రమైన పరిశీలన అవసరం. అందువల్ల వారు మొట్టమొదట అంగీకరించవలసింది, భారతదేశములో,

ఈ 17, 18 సంవత్సరాల కాలములో, కనీసం ఈ 15 సంవత్సరాల ప్రణాళికా కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి రంగములో ఉత్పత్తి రేటు తగ్గిపోతున్నది, ఇది ఇంకా తగ్గిపోతుంది. ఇక వారు చెప్పుతున్నారు భారత దేశంలో 2½ percent దాకా పెరుగుతున్నదని మరి ఆహార ధాన్యాల ఉత్పత్తి కూడా దాదాపు 2, 3 మధ్యలో ఉంటున్నది మరి ఈ 2, 3 percent rate ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచి, జనాభా రేటు 2, 3 percent దాకా పెరిగితే అసలే స్వయం సమృద్ధి లేనటువంటి దేశంలో జనాభా పెరుగుదలవల్ల ఈ పరిస్థితి ఇంకా ఎక్కువగా క్లిష్టం అవుతున్నది. అందువల్ల అయ్యపురెడ్డిగారు చెప్పినట్లు, మన ఆహారశాఖను రద్దుచేయమంటారేమో అనుకొన్నాను—ఎందుకంటె ఆహార శాఖవల్ల పనిలేదు. జనాభా రేటు తగ్గించివేస్తే, production rate 2, 3 percent మధ్యలో ఉన్నా పరవాలేదు అది నాకు అర్థం అయింది కాని ఆమాట చెప్పలేదు. రెండు మంత్రిత్వ శాఖలు ఉన్నాయి, ఒకరు తగ్గించేదానిని, ఒకరు పెంచే దానికి కృషిచేస్తే పరవాలేదు. తగ్గించేవారు ఇంతవరకు కార్యక్రమం మొదలు పెట్టలేదు, ఇకమీదట మొదలుపెట్టబోతారట అది ఆరోగ్యశాఖవారు. కాని వ్యవసాయశాఖ మంత్రిగారు మాత్రం ఒకదానిని అప్పుడే తగ్గించడం ప్రారంభించారు. అది ఆహార ధాన్యం ఉత్పత్తి, మనము ఎంత వ్యవసాయక రాష్ట్రం అనుకొన్నా, భారత దేశము అంతర్భాగముగా ఉన్నప్పుడు, ఆహార ధాన్యాల యొక్క ఉత్పత్తి రంగములో మనము వెనుకపడిపోతున్నాము. కనీసం మన పెరుగుతున్నటువంటి జనాభాకు సరిపోయేటటువంటి ఆహార ధాన్యాలను పండించుకోలేకపోతున్నాము అనేటటువంటి మన కళ్ళముందు ఉన్నటువంటి సమస్య.

Mr. Speaker.— Has the hon. Member got production figures ?

(శ్రీ) ఎన్ ప్రసాదరావు.— ఉన్నాయండి

Mr. Speaker:— For 1963-64 and 1964-65.

(శ్రీ) ఎన్. ప్రసాదరావు.— నాదగ్గర ఇప్పుడు ఆ details లేవుగాని, plans వారీగా ఉంచానండి

Mr Speaker:— For my information, because what I feel is the food problem became serious only last year Any how, it was not so serious during the year 1962-63 or even 1963-64. It assumed serious proportions only last year. Is it due to the fact that production has gone down in the country ? The problem was not so serious in the previous years All of a sudden, why did it assume serious dimensions during the last year ? If the figures are there, please tell me. I am not aware of the figures

Sri R Rajagopala Naidu.—I shal tell the reasons. I will not be able to give figures. I can tell the reasons.

Mr. Speaker.—Is it due to reduction in production ?

Sri P. Rajagopal Naidu:—It is not due to that. It is only because of money circulation.

Mr Speaker—Does the hon Member mean inflation? That I agree But anyhow I want to know, if it is due to reduction in production of foodgrains, then I can understand

Sri Pillalamarri Venkateswarlu—Reduction in the yield per acre

Mr Speaker,—I am asking the production figures Sri Rajagopal Naidu says prices have gone up terribly. That is a fact which nobody can deny Is it because production has gone down or because of inflation? That I want to know.

(శ్రీ) ఎన్ ప్రసాదరావు — ఇప్పుడు సమస్య ఏమిటంటే, production actual గా తగ్గలేదు, కాని తగ్గిందల్లా production rate. First plan లో 17 percent.

Mr. Speaker — That I agree

(శ్రీ) ఎన్. ప్రసాదరావు — అందువల్ల మూడవ plan లో actual గా వచ్చినటువంటి పరిస్థితి ఏమిటంటే, ఇప్పుడు మన target నూరు మిలియన్ల టన్నుల దాకా భారతదేశానికి పెట్టాము. కాని ఈవేళ మనకు starting point అప్పుడు 76 మిలియన్లు భారతదేశములో మూడవ ప్లాను beginning లో మనకు production ఉన్నది దీనిని కనీసం 20 మిలియన్ల దాకా పెంచి మేము 100 మిలియన్ల టన్నులు చేరుకొంటామని చెప్పారు

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — వారు ఇచ్చినటువంటి లెక్కలలో agriculture year, commodity, Index Nos. of agricultural production,— Central Government ఇచ్చినటువంటి లెక్కండి దాంట్లో total foodgrains మొదట ఏమిచెప్పారంటే. 1960-61 లో 135 అని చెప్పారు. 1961-62 లో 137 అని చెప్పారు అంటే 2 points పెరిగింది. ఆ తరువాత 1962-63 లో 130 అన్నారు అంటే 7 points తగ్గింది production 1963-64 లో 134 అన్నారు. అంటే 1961 కంటే ఇంకా 3 points తక్కువ. 1964-65 figures వాళ్ళు ఇవ్వలేదు. Latest ఇదే. నేను చదువుతున్నదల్లా 1965 April లో ఇచ్చిందే.

Mr Speaker — Now, my point is, we have got the figures upto 1963-64.

Sri N Prasada Rao— They are not figures; they are index numbers.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — అసలు basic గా తప్పు ఉంటే ఉండవచ్చు.

Mr. Speaker.— He is giving me some figures

Sri N Prasad Rao:— They are index numbers

Mr. Speaker. — Figures furnished by the Central Government If we accept those figures, it means production has not gone down compared to the previous years

Sri Vavilala Gopalakrishnayya:— While in 1961-62 production was 137, in 1962-63 it has gone to 130 and in 1963-64 to 134.

Mr Speaker — We have got the figures.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — దానివల్ల, production charges పెరిగిందేగాని తగ్గింది అనేది తప్పు అవుతుంది.

(శ్రీ) ఎన్. ప్రసాదరావు — అధ్యక్షా, ఒక సంవత్సరంలో 2% తగ్గినా, 1% పెరిగినా వెంటనే effect కనబడదు. Advance అవుతూ ముందుకు పోతుంటే, rate of growth పెరుగుతుంటే, production పెరుగుతుంటే ఒక సంవత్సరం bad season వల్ల production తగ్గినప్పటికీ crisis రాదు. మన దేశంలో actual tonnage 78 మిలియన్లకంటె తగ్గకపోవచ్చు. అవసరాలు 80 మిలియన్ టన్నులకంటె 3వ ప్రణాళికా కాలంలో మించేటట్లు లేదు. అంటే 4 మిలియన్లు టన్నులుమాత్రమే అదనంగా పెరిగే అవకాశం ఉన్నది. అంటే 1% లోపుగా ఉన్నది. జనాభా పెరుగుదల 2.5 ఉన్నదన్నారు. అసలు మనకు ప్రొడక్షన్ సమస్యకాదు, డిస్ట్రిబ్యూషన్ సమస్య అని చెబుతుంటారు. వాస్తవంగాచూస్తే మనకు వచ్చిన సంక్షోభానికి డిస్ట్రిబ్యూషన్ ఒక్కటే కాదు, ప్రొడక్షన్‌లో కూడ సంక్షోభం ఉన్నది దానిలో వెనక్కు పోతున్నాము. ప్రొడక్షన్‌లో దెబ్బతింటున్నప్పుడు సహజంగా ఇతరదేశాలమీద ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడుతోంది కాని దురదృష్టవశాత్తు కొంతమంది కేంద్రప్రభుత్వ మంత్రులు ఆహార ధాన్యాలకు ఇతరదేశాలమీద ఆధారపడటం ఒక కళగా డెవలప్ చేశారు. ముఖ్యంగా యస్. కె పాటిల్‌గారు ఆహారమంత్రి అయిన తరువాత — నేనుగానే చిటికలమీద ఆహారసమస్య పరిష్కారం చేస్తానని చెప్పారు. ఆ పరిష్కారం ఏమంటే — పబ్లిక్ లా 480 క్రింద అమెరికానుంచి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవడం అయితే ఆ అగ్రిమెంటులోని టరమ్సు ఏమిటి? దానివల్ల భారత దేశానికి వచ్చే లాభనష్టాలు ఏమిటి? ఏదో తాత్కాలిక పరిష్కారం కోసం దిగుమతి చేసుకోవడం కాదు. ఇతర దేశాలమీద ముఖ్యంగా అమెరికాలాంటి వారిమీద ఆహార ధాన్యాలకు ఆధారపడటం ఒక పాలసీగా ప్రభుత్వం పెట్టుకుంటే దెబ్బతింటాం.

(శ్రీ) ఎ బలరామిరెడ్డి .—మనమే కాదు, ఇతర అనేక దేశాలు అమెరికా నుంచి ధాన్యం తెప్పించుకొంటున్నవి.

(శ్రీ) ఎన్. ప్రసాదరావు — అది మన ప్రభుత్వం art గా డెవలప్ చేశారు. ఇతరులు చేస్తున్నారు కాబట్టి మనకుకూడ 'అక్షయపాత్ర' తప్పదు, అది పాలసీగా అంగీకరించామని అంటున్నారు అంగీకరించండి. కాని ప్రపంచ రాజకీయాల్లో ఇటీవల ఘటనలు గుర్తుంచుకుంటే మన దేశానికి మిత్రదేశమైన ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు కావలసిన ఆహార ధాన్యాలను రాజకీయాలతో ముడిపెట్టారా, లేదా? వారు ఇస్తామన్న ధాన్యం ఇవ్వకుండ అనేక మరతులు పెట్టితే, చివరకు అక్కర లేదని ప్రాంప్ట్ చేశారా, లేదా? మనకు తిండి లేనప్పుడు అమెరికా ఇచ్చినా, మిత్రదేశమిచ్చినా తీసుకోవచ్చును. అయితే తాత్కాలిక పరిష్కారమూ,

లేక శాశ్వత పరిష్కార మార్గమా అని అడుగుతున్నాను. భారత దేశాన్ని రోజురోజుకూ చిక్కులలో పెట్టడానికి ఈ మధ్య చేసుకున్న ఒప్పందం ఏమిటి? ఇంతవరకు అమెరికానుంచి తెచ్చే ధాన్యానికి freight rate దాదాపు 20 కోట్లు రూపాయలు అవుతున్నవి, అది డాలర్సులో చెల్లించమని షరతు పెట్టారు ఒక వైపు foreign exchange crisis ఏర్పడి చిక్కులు పడుతుంటే ఈ freight charges - ఇదివరకు రూపాయలలో ఖర్చు పెట్టినది-20 కోట్ల రూపాయలు అనగా 40 మిలియన్ల డాలర్సు ఈ సంవత్సరం జూన్, జులైలో అగ్రిమెంటు ప్రకారం ఖర్చు పెట్టవలసి వచ్చింది మన దేశానికి అమెరికానుంచి వచ్చే యాత్రికులు ఇదివరకు డాలర్సు తెచ్చేవారు ఇప్పుడు అమెరికన్ ఎంబసీలో ఉన్న రూపాయలు పంచిపెట్టుతున్నారు, అందువల్ల వారిద్వారా వచ్చే foreign exchange మనకు రావడం లేదు ఈ foreign exchange crisis వల్ల మొత్తం ఆర్థిక విధానమే crisis లో పడే అవకాశం ఉన్నది అమెరికాను మనం అతియపాత్ర పుచ్చుకొని అడిగినా వారు పెట్టవచ్చును. కాని మన దేశాన్ని స్వయం పోషకం చేయడానికి చర్యలు తీసుకుంటే ఈ లోపల మనకు అవసరం అయితే ఎక్కడ తెచ్చుకున్నా ఆహార ధాన్యాలు అభ్యంతరంలేదు కాని మన production targets అందుకొనుటకు విఫలం అవుతున్నాము, రెండో వైపు అమెరికానుంచి ఆహార ధాన్యాలు తెచ్చుకొనడం ఒక కళగా డెవలప్ చేస్తున్నాము. దీనివల్ల మన దేశం రాజకీయంగాకూడ అమెరికాతోనో, ఇంకొక దేశంతోనో ముడి పెట్టుకోవలసిన దుర్గతిలో పడతాము. ఈ సంవత్సరం ఇంతవరకు కేంద్ర ప్రభుత్వానికి, వారికి అగ్రిమెంటు కుదురలేదు. ఆగస్టుకూడ వచ్చింది. తాత్కాలికంగా అగ్రిమెంటుకు వచ్చారు, కాని బ్రహ్మాండమైన షరతులు పెట్టుతున్నారు. కారణం ఏమిటి? మనం ఇబ్బందిలోఉన్న కాలంచూచి అమెరికా మన నుంచి ఎక్కువ కన్సెషన్స్ పొందటానికి ఈ బిగింపులు పెట్టుటలేదా అని అడుగుతున్నాను మనం ఈ 17, 18, సంవత్సరముల కాలములో 2260 కోట్ల రూపాయలు ఇతర దేశాలకుపోసి దిగుమతి చేసుకొంటున్నాము పటా 25 కోట్ల రూపాయలు freight charges చెల్లిస్తున్నాము యావరేజిగా చూస్తే సంవత్సరానికి 200 కోట్లు యీ freight charges గాని, food imports గాని అవుతున్నవి ఒక్కొక్క ప్లానుకు 1 వెయ్యి కోట్లు ఖర్చు పెట్టాల్సి వస్తోంది దీనిలో కొంత భాగమైనా బ్రాడక్షన్‌లో పెట్టితే ఇంతకంటే అదనపు ఉత్పత్తి జరగదా అని అడుగుతున్నాను నాల్గవ ప్రణాళికలో దాదాపు 875 కోట్లు ఇరిగేషన్ క్రింద పెట్టారు. అందులో రు 700 లు రెండు, మూడు, ప్రణాళికలలో ప్రారంభించిన ప్రాజెక్టులకు సరిపోతుంది. కొత్త వాటికి 120, 140 కోట్లు మిగులుతాయి కనీసం శివ ప్రణాళికా కాలములో గణనీయమైన భాగాన్ని మైనర్ ఇరిగేషన్ మీద ఖర్చుపెట్టి యున్నట్లయితే మన సమస్య పరిష్కారం అయ్యేది కాదా? మూడవ ప్రణాళికలో 13.8 మిలియన్ల ఎకరాలకు మేజర్ ప్రాజెక్టుల క్రింద నీరు యిస్తామన్నారు ఆ టార్గెట్టు పూర్తికాలేదు, తగ్గించారు. 80 లక్షల ఎకరాలకు మాత్రం యిస్తున్నారు. ఈ రకంగా అభివృద్ధి ఉంటే ఆహారధాన్యాలకు మనం జోలికట్టుకుని ఇతర దేశాలకు వెళ్లడం తప్ప ఇంకొకటిలేదు. మన రాష్ట్రంలో

84 లక్షల ఎకరాలు తేలికగా నీటిపారుదల క్రింది తీసుకురావడానికి అవకాశం ఉన్నది. కాని ఎందుకు తీసుకురాలేకపోతున్నాము? ఈ పెద్ద పెద్ద ప్రాజెక్టులు కూడ white elephants వలె తయారయినవని ప్రభుత్వానికి విసుగు పుట్టింది. అయితే surface water మనం ఎంతవరకు ఉపయోగిస్తున్నాము? 10 పర్సంట్ కంటె ఎక్కువ ఉపయోగించలేక పోతున్నాము. ఇరిగేషన్ డెవలప్ చేయడానికి మూడవ ప్రణాళిక కాలములో కూడ విఫలమయినారు ఆహార పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతుంది ఇక ఎరువుల విషయం ఏమిటి? మూడవ ప్రణాళికలో 10 లక్షల టన్నులు తయారు చేద్దామనుకొని అది 8 లక్షల టన్నులకు దింపారు; మధ్యలో ఆరున్నర లక్షలకు దింపారు తరువాత 4 లక్షల 1 పెయ్యికి దింపారు. కాని ఇవాళ మూడు, మూడున్నర లక్షల టన్నుల రసాయనిక ఎరువులు మాత్రమే తయారవుతున్నవి మూడవ ప్రణాళికలో 10 లక్షల టన్నులకు టార్గెటు వేసి మూడున్నర లక్షల టన్నులకు దిగజార్చారు. ఈ ఎరువుల విషయంలో బలరామిరెడ్డి గారు శాసన సభలో చెప్పారు మంత్రిగారు చెబుతూ "ఆరులక్షలు అడిగాము, ఇస్తామన్నారు; కాని 82 వేల టన్నులే ఇచ్చారు" అని అన్నారు. అసలు భారతదేశంలో తయారయ్యేది 8 లక్షల టన్నులు మన రాష్ట్రానికి 6 లక్షల టన్నులు ఎట్లా ఇస్తారు? మనం ఎంత ఇంపోర్ట్ చేసుకొన్నప్పటికీ, ఫారెన్ ఎక్స్ చేంజ్ క్రయిసెస్ ఉంది రసాయనిక ఎరువులులేకుండా ఆహారధాన్యాలు పండించటం సాధ్యమని ప్రభుత్వం ఎందుకు అనుకొంటోందో నాకు తెలియదు. ఒక మిలియన్ టన్నులు కెమికల్ ఫర్టిలైజర్స్ వాడితే, 10 మిలియన్ల టన్నుల (1..0 రేషియోలో) ఆహారధాన్యాలు పండించటానికి వీలుఉన్నది ఒక ఎక్స్‌పర్ట్ లెక్క వేశారు ఒక లక్ష టన్నులు కెమికల్ ఫర్టిలైజర్స్ ఉంటే 10 లక్షల టన్నులు ఆహార ధాన్యాలు పండించటానికి వీలుఉన్నదని చెబుతున్నారు. వ్యవసాయాన్ని సైంటిఫిక్ బేసిస్‌మీద ఆర్గనైజ్ చేయాలని చెబుతారు. ఫర్టిలైజర్స్ లేకుండా వేరే ఏమన్నా సైన్సు డెవలప్ చేస్తారా? ఇరిగేషన్ లేకుండా సైన్స్ డెవలప్ చేయగలరా? ఫర్టిలైజర్ ప్రొడక్షన్ భారతదేశంలో రోజురోజుకు తగ్గిపోతున్నది.

* శ్రీ ఎ బలరామిరెడ్డి —దేశంలో ఫర్టిలైజర్ ప్రొడక్షన్ 8 లక్షల టన్నులైతే మనకు 6 లక్షల టన్నులు ఎలా ఇవ్వగలరు అని అడిగారు మూడున్నర లక్షల టన్నులు నైట్రోజిన్.

We have asked in tons of ammonium sulphate. Every ton of nitrogen is equivalent to 5 tons of ammonium sulphate We must calculate on that basis.

శ్రీ ఎన్. ప్రసాదరావు—ఫైవ్ టైమ్స్ ప్రకారం వేసినప్పుడు మనకు ఇస్తామన్న 80 వేలను ఫైవ్ పెట్టి డివైడ్ చేయాలి ఏమైనప్పటికి మనం అడిగింది 6 లక్షల టన్నులు వారు ఇస్తామన్నారు. ఒక లక్షా పదివేల టన్నులైనా నైట్రోజిన్ బేసిస్‌లో వస్తుంది. అంటే అది భారతదేశంలోని మొత్తం ప్రొడక్షన్‌లో మూడవవంతు అన్నమాట. మూడవ వంతు మనకు ఇవ్వగలరా? వ్యవసాయాన్ని సైంటిఫిక్ బేసిస్‌లో ఆర్గనైజ్ చేయాలంటే ఫర్టిలైజర్స్ ప్రొడక్షన్ ఎంత అవసరమో

మనకు తెలుసు, ప్రణాళికవేత్తలకు బాగా తెలుసు. దాదాపు 10 లక్షలటన్నులు తయారుచేద్దామనుకొన్నవారు మూడున్నరలక్షల టన్నులకే—(మూడవ పంచవర్ష ప్రణాళికాకాలంలో) ఎందుకు దిగజార్చారు? అన్నది నా ప్రశ్న. దానికి వారు సమాధానం చెప్పలేరు నాలుగవ ప్రణాళికలో 22, 23 లక్షల టన్నులు తయారు చేస్తామని ఇవాళ చెబుతున్నారంటే—దానిని నమ్మేది ఎట్లా? ప్లాన్ ఎలోకేషన్‌లో ఎంత వేస్తారో తెలియదు. ఫైనల్‌గా వచ్చేటప్పటికి గాని అది మనకు తెలియదు. వ్యవసాయం యీ రూపంలో దిగజారటానికి, యీ రేట్ ఆఫ్ గ్రోత్ పడిపోవటానికి ప్రధానమైనటువంటి కారణాలు యీ రెండు ఈ ఎగ్రికల్చర్‌ను, యీ రూరల్ ఎకానమీని సమూలంగా, రివల్యూషనరీ సంస్కరించాలి. అని చెప్పాము. లాండ్ రిఫారమ్స్, భూమి పంపకం, బంజరుభూముల పంపకం, ఎక్‌స్టెన్సివ్ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయటానికి యీ బంజరు లాండ్ పంపకం ఇవన్నీ చేయాలని మేము చెబుతున్నాము మేము భూసంస్కరణల చట్టం తీసుకువచ్చామన్నారు. దానిని గురించి మేము పదేపదే చెప్పనక్కరలేదు. వారు భూసంస్కరణలే తీసుకు వచ్చారో, లేక మరొక రూపంలో యీ డైరెక్షను మరులుస్తున్నారో మనకు తెలుసు సీలింగుకు మించిన భూమి పంచలేదు. లాండ్ డిస్ట్రిబ్యూషన్ లేకుండా భారతదేశంలో వ్యవసాయాన్ని రి—ఆర్గనైజ్ చేస్తాము, ఫ్యూడల్ బేసెస్‌ను మేము తొలగిస్తామని వారికేమైనా నమ్మకముంటే ధైర్యంతో చిత్తశుద్ధితో చెప్పండి. ఆ మాట స్వతంత్రపార్టీ వారు చెబుతారు కాని వీరు మాత్రం ఆమాట చెప్పకుండా "లాండ్ డిస్ట్రిబ్యూషన్ కావాలి. సీలింగు పెడతాము, సోషల్ జస్టిస్ మాకు కావాలి, దానికి మేము పేనల్ తయారు చేశాము, ప్లానులో వ్రాశాము" అని ఇలా ఊరికే మాటలుచెప్పి ఆచరణలో ఏదైతే స్వతంత్రపార్టీ వారు పాతపద్ధతి, పాత వ్యవస్థ కొనసాగించాలని అంటున్నారో, దానినే యీ రూపంలో కొన సాగించినందువల్ల లాభంలేదు భూసంస్కరణగురించి కొందరికి అనుమానాలు ఉండవచ్చును ఇప్పుడు నేను దానినిగురించి చెప్పటంలేదు. కనీసం ప్రభుత్వం చేతిలో ఉన్న బంజరుభూములు పంచమని మేము తీర్మానంలో వ్రాశాము.

సీలింగ్ యాక్టు ప్రకారం సీలింగుకు మించి ఉన్న భూమి పంచాలని వ్రాసే వారమే మేము డెలిబరేట్‌గా దానిని వ్రాయని కారణం ఏమిటంటే, కనీసం యీ మెజర్ మీద శాసనసభలో ఎగ్రిమెంట్‌కు వస్తే, తర్వాత దానిని డిబేట్ చేసి చేయవచ్చునని భావించటం జరిగింది ఇవాళ యీ బంజరుభూముల పంపకాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. రైతాంగానికి కావలసిన పరపతి సౌకర్యాలు వారికి ఇవ్వటంలేదు ఆ పరపతి ఎప్పుడు ఇస్తారో తెలియదు. ఆ పరపతి ప్రొడక్టివ్ సెక్టార్‌లో పోతోందో లేదో తెలియదు కో-ఆపరేటివ్స్ ఎంత మిస్‌మేనేజ్ చేస్తున్నవో మనకు తెలుసును ఎరువులు గాని, నీరు గాని, అప్పులు గాని, రైతులకు కావలసిన విజ్ఞానం గాని రైతులకు ఇచ్చే విషయంలో కలుగుతున్న ఇబ్బందులను, లోట్లను పోగొట్టలేకపోయాము. వ్యవసాయక విధానంలో మూలంగా ఉన్నటువంటి ఎకనమిక్ బేస్‌ను ఫ్యూడల్ బేస్‌ను మనం సమూలంగా తొలగించలేక పోయాము కాబట్టి మనం ఒక క్రయిసెస్ తర్వాత ఒక క్రయిసెస్‌ను ఎదుర్కొవలసి వస్తున్నది. ఇవాళ మనం చాలా తీవ్రమయిన క్రయిసెస్‌లో ఉన్నాము.

ఈ క్రయిసెస్ వల్ల ప్రజలకు తిండి దొరకకపోవటమేకాదు. ప్రభుత్వ వ్యవస్థ కూడ తారుమారు అయ్యే ప్రమాదం ఏర్పడుతున్నది. పాట్నా, బీహార్ లో అన్నం పెట్టమని అడుగుతున్నారు మహారాష్ట్ర శాసన సభలోపల, బయట కూడ ఆహార సమస్యపై జరుగుతున్న గోల మనకు తెలుసు. కేరళలో ప్రజలు తమకు రేషన్ పెంచమని అడుగుతున్నారు తరుగు రాష్ట్రాలలో పరిస్థితి ఇప్పటికే చాలా సీరియస్ స్థితికి వచ్చింది. మన రాష్ట్రంలో తరుగు ప్రాంతాలు కరువు ప్రాంతాలుగా తయారైనవి. ప్రొడక్షన్ ద్వారా గాని, ఇంపోర్ట్ ద్వారా గాని మన ఆహార ధాన్యాలను ఏ రూపంలో ప్రజలకు పంచటం, అందించటం అన్నది ప్రధానమైన సమస్య. 52 తో కంట్రోళ్ళు ఎత్తివేశారు. ఇప్పుడు డిస్ట్రిబ్యూషన్ సమస్యను ఏ రూపంలో పరిష్కరిస్తాము అన్నది మనముందు ఉన్నటువంటి ప్రధానమైన సమస్య. ఈ ప్రభుత్వం ఇంతవరకు ప్రయివేట్ ట్రేడ్ కు యీ డిస్ట్రిబ్యూషన్ అంతా అప్పగించింది దానిమీద ప్రభుత్వానికి ఎటువంటి యాజమాన్యం లేకుండా చేసుకొంది. ఇవాళ ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి కిలో బియ్యం 175 పైసలు అమ్ముతున్న కిలో 2 రు. 2—8—0 అమ్ముతున్న పట్టణాలు కూడ ఉన్నవి. మహారాష్ట్రలో కిలో రు. 2—8—0 అమ్ముతున్న పట్టణాలు ఉన్నవి ఆహారధాన్యాలు కావలసిన వారికి సక్రమంగా దొరకటంలేదు దీనిని సక్రమంగా అందరికి అందించేది ఎట్లా? ప్రొడక్షన్ అంటే లాంగ్ రేంజ్ ప్రోగ్రాం కావచ్చును. ఇవాళ డిస్ట్రిబ్యూషన్ ఇమిడియట్ ప్లాన్. ఫ్రెంటవే రేషనలైజ్ చేయాలంటే, మన దేశానికి ఆహార విధానం కావాలి. ఈ ఆహార విధానంకోసం ప్రభుత్వం ఇప్పుడేకాదు కమిటీలు వేస్తున్నది, ఇప్పుడే కాదు ఆలోచిస్తున్నది. ఈ 15, 18 సంవత్సరాల నుండి చర్చించారు కమిటీలైతే పుట్టించారు గాని, ప్లాను మాత్రం ఇంతవరకు వారు సృష్టించలేదు. కొన్ని ప్లాన్స్ తయారు చేశామంటున్నారు. కాని వారు నేషనల్ ప్లాన్, ఫుడ్ ప్లాన్ తయారుచేయలేదు. వారు తయారు చేసినటువంటి, ఇంపర్టెంట్ గా కొన్ని మెజర్స్ తీసుకొంటే దీనిని వార్డాఫ్ చేయవచ్చునేమోనని వారు ఒక భ్రమలో ఉన్నారు. మన యీ 17 సంవత్సరాల అనుభవం చూస్తే, మనం బ్లాక్ మార్కెటీస్ మీద ప్రీట్రేడర్స్ మీద, హోల్ సేల్ ట్రేడర్స్ మీద ఆధారపడితే ఎప్పటికి ముందుకు పోము అన్నది అర్థమయినది. హోర్డింగ్ మనం అదుపాజ్ఞలలో పెట్టలేము. తాము ఎంతమంది వర్తకులపై కేసులు పెట్టింది మంత్రి గారు ఇందాక ఒక లిస్టు చూపించారు. మీరు లక్షా తొంభై కేసులు పెట్టండి లాభంలేదు. నాకు తెలుసు—ఖమ్మంలో ఒక సేఠ్ జడ్జి క్వింటల్ 85 రూపాయలు పెట్టి బియ్యం కొనుక్కు వచ్చారు. దాని మార్కెట్ రేటు 74 రూపాయలు మాత్రమేఉన్నది. బిల్లుమాత్రం 74 రూపాయలకు యిచ్చారు. సబ్ జడ్జిలాంటి వాడికి బిల్లు 74 రూపాయలు 64 రూపాయలు అసలురేటు. కమిటిఅని అడిగితే మీరు ఏమైన చెప్పండి. మేము యిచ్చేది బిల్లు అంతవరకే. మీరుకోర్టుతో ఆడుకోవాలని పెట్టివాగాని మేము భరిస్తామా అన్నారు. మాకు జరగడంలేదని వారు చెప్పుతున్నారు. అవసరపదార్థం ఎక్కడ ఉన్నప్పటికీ మార్కెట్లో ఆమ్మేదివేరు. బిల్లులు యిచ్చేదివేరు. గవర్నమెంటు పట్టుకొనేదివేరు. మొన్న ముఖ్యమంత్రిగారు wholesale price

కు ruling price కు క్వింటాల్‌కు రెండు రూపాయలు మాత్రమే మార్జిన్ ఉన్నది అనిచెప్పారు వాస్తవానికి రెండు రూపాయలు కాదు. కొన్నిచోట్ల 20 రూపాయలుఉన్నది కొన్నిచోట్ల 50 రూపాయలు ఉన్నది 20-50 రూపాయల మధ్యలోఉన్నది. అన్నిరాష్ట్రాలలోకంటే మనరాష్ట్రంలో ఎక్కువ ఉన్నది తప్ప తక్కువ మాత్రంలేదు రాష్ట్రసరిహద్దు ప్రాంతాలలో యింకా ఎక్కువ ఉంటుంది. ఎందుకంటే-ప్రక్క రాష్ట్రాలలోకి పోతూవున్నది పెంచుతూ ఉన్నారు అని మంత్రిగారు చెప్పారు ఎక్కడో కేంద్ర ప్రభుత్వం వారు తయారు చేసి సుబ్రహ్మణ్యంగారు లెక్కయిచ్చారు అంటే ఆ లెక్కలు వాస్తవమైన లెక్కలుకావు. ప్రజలు కొనుక్కొనేది అక్కడ బజారులో ఉన్నది వాస్తవంగా చెప్పాలి అంటే ధరలు విపరీతంగా ఉన్నాయి ధరలు ఏ రూపంలో పెంచుతున్నారు. Hoard చేసి market లోకి సరుకురాకుండా పెంచుతున్నారు అందువల్ల control తీసివేస్తే ధరలు automatic గా తగ్గి ప్రజలందరికీ ఆహారధాన్యాలు supply అవుతాయని స్వతంత్రపార్టివారు చెప్పడం ఒక్కటే విచారము అసలు యింతవరకుదాకా అనుసరించిన పద్ధతి అదే భారత దేశంలో free trade కు పూర్తి స్వేచ్ఛ యిచ్చినందువల్ల వచ్చినటువంటి పరిస్థితి తప్ప మరొకటికాదు (Interruption) Free trade కు అవకాశం యిచ్చారు. ఇవ్వాళదాచిపెట్టారు. ధరలుపెంచారు ప్రభుత్వంవారిని control చేయలేక పోయింది. whole sale trade వ్యాపారస్థుల చేతులలో ఉన్నది. వారు బ్యాంకులు యిచ్చేఅప్పులతో ధాన్యమును విపరీతంగా నిలవచేయడం సాగించారు Market లోకి సరుకురావడం లేదు ఉన్నసరుకు black market లో అమ్ముకోగలుగుతున్నారు. ప్రజలకు తిండిలేకుండా బాధపెడుతున్నారు. ఈ పరిస్థితిని చూచినప్పుడు food grains trade ను whole sale trade ను nationalise చేయాలా, అక్కరలేదా అనేదానికి వేరే పెద్ద గొడవ అక్కరలేదు. దీనిని nationalise చేయాల్సిన అవసరం ఉన్నదనేది మన అనుభవంలో తేలుతున్నది. ప్రభుత్వంకూడ nationalise చేయాలా అక్కరలేదా అనేదాని విషయంలో వారికి ఒక policy లేదు. ఎన్నోసార్లు.

(Mr. Deputy Speaker in the Chair)

పమా వేళాలు అయినారు. కమిటీలు పెట్టినారు. కమిషన్‌లు వేస్తున్నారు. కాని అసలు nationalise చేయాలా అక్కరలేదా ? In principle మాకు వ్యతిరేకత కాదు అంటారు. In principle వారికి చాల వ్యతిరేకత కాదు. Co-operative farming in principle వ్యతిరేకత కాదు, Land reforms in principle వ్యతిరేకత కాదు. Socialism in principle వ్యతిరేకతకాదు ఇంకా చాల ఉన్నాయి In principle వ్యతిరేకం కానివి కాని ఆచరణలోకి వచ్చేటప్పటికి దీనిని ఒక విధానంగా అంగీకరించరు. దీనిని అమలు జరుపరు. In principle కు ఆచరణకు ఎప్పుడైతే యింత పెద్ద వ్యత్యాసం ఉన్నదో ఈ పరిస్థితి వచ్చినది. Nationalise చేయమని మేము అడుగుతున్నాము అంటే యిదేదో సోషలిజం అని, సోషలిజానికి ఒక దగ్గర మార్గం అనే ఉద్దేశ్యంతో అడగడంలేదు, సోషలిజానికి ఏమి సంబంధం లేని దేశాలలో capitalism అనేది ఆకాశానికి భూమికి నాట్యం చేస్తున్న దేశాల

లోనే food trade nationalise చేసిన దేశాలు ఉన్నాయి. కెనడాలో monopoly private trade లో లేదు, అక్కడ Wheat Board అని ఏదో ఉన్నదట. Buying and selling వారిదే బాధ్యత ఆస్ట్రేలియాలో ఉన్నది. జపాన్‌లో rice agency, food agency ఉన్నదట అదేవిధంగా ఇటలీలో Procurement అంతా ప్రభుత్వమే చేస్తుందని చెపుతున్నారు. Capitalism పూర్తిగా ఉన్నటువంటి దేశాలలో food trade nationalise, socialise చేయబడింది. అందువల్ల ఏ పార్టీ ఏ సిద్ధాంతం ప్రకారం మాట్లాడుకున్నప్పటికికూడ యివ్వాళ మన దేశంయొక్క అవసరాల దృష్ట్యా దీనిని nationalize చేయవలసిన అవసరం ఉన్నది అంతేకాదు. 1957 లో ప్రభుత్వం ఒక కమిషన్ వేసినది. ఆ కమిషన్ వారు దీనిని గురించి తమ అభిప్రాయం చెప్పారు. Food Grains Enquiry Committee 1957 లో "We would like to emphasize here that until there is social control over the wholesale trade, we shall not be in a position to bring about stabilisation of foodgrain prices. Our policy should be that of progressive and planned socialisation of the wholesale trade in foodgrains." అనిచెప్పడం జరిగింది. ఇది కేంద్రప్రభుత్వంవారు 1957 లో వేసిన Food Grains Enquiry Committee వారి report మళ్ళీ ఎందుకు దంతాలే కమిటీనివేశారు ? దీనిని progressive గా క్రమక్రమంగా పెట్టాలిఅని అడిగారు. ఇవ్వాళ క్రమక్రమంగా పైలుదేరి ఆలోచనలో ఉన్నదని చెపుతున్నారు. 57 కు 65 కు దాదాపు 8 సంవత్సరాలు ఈ సూచనలను, ఈ report ను cold storage లో పెట్టి యివ్వాళ మళ్ళీ Commission వేశాము, మా Cabinet సమావేశము అయింది. ముఖ్య మంత్రులు సమావేశం అవుతున్నారు అని ఎవరిని మభ్యపెట్టడానికి అని అడుగుతున్నాను. 1957 లో ఈ crisis develop అయింది కాబట్టి, ఆనాడు ఆహార ధాన్యాల ధరలు పెరిగినాయి కాబట్టి, ఈ whole sale trade ను socialise చేస్తే తప్ప ఇది సాధ్యంకాదు అని వారు అభిప్రాయపడి వీరుపయిస్తే మీరు free trade మీద, whole sale trade మీద ఆధారపడినారు. అందుకని మేము చెప్పేది wholesale trade ను nationalize చేయండి. చిన్న చిన్న వర్తకులను దండించమని, వారికి ఈ అమ్మకంలో ఎటువంటి బాధ్యత యివ్వకూడదని మా ఉద్దేశ్యం కాదు. ప్రభుత్వం ఈ ధాన్యాన్ని తన చేతులలో పెట్టుకొని, దానిని ఈ వర్తకులద్వారా regulated గా అమ్మించండి. లేదా అవసరమైనచోట మీరు shops పెట్టండి. లేక రెండు కలిపి చేయండి Selling అనేది ఏ రూపంలో జరిగినప్పటికీ ఒక Workable arrangement చేసుకోవచ్చు వర్తకులకు నమ్మకమైనచోట వారికి licence యివ్వవచ్చు. Fair price shops పెట్టవచ్చు లేక ration depots పెట్టవచ్చు ఏ రూపంలో అయినా పెట్టవచ్చు, Distribution కు సరైనటువంటి మెకానిజమ్‌ను మనం ఏర్పాటు చేసుకోవచ్చు. కాని అన్నిటికంటె ముఖ్యమైనది భారతదేశంలో marketable surplus ఏదైతే ఉన్నదో ఆహార ధాన్యాలు అది ప్రభుత్వం చేతులలో ఉండాలా, wholesalers చేతులలో ఉండాలా అనేది యివ్వాళ decide కావలసి యున్నది. దానినే monopoly purchase అని చెప్పవచ్చు ఏమైన చెప్పవచ్చు అసలు ప్రభుత్వం whole sale గా రైతుల దగ్గరనుంచి సరాసరి కొంటుందా? కొనదా? అనేది ముఖ్యమైనది. మేము వీడో కొంటాము, రెండు లక్షలు కొంటాము 3 లక్షలు కొంటాము అనే వ్యవస్థకాదు

రైతు ఎవరికైతే అమ్ముకొంటున్నాడో—బస్తా అమ్ముకోనీయండి, 10 బస్తాలు అమ్ముకోనీయండి, 50 బస్తాలు అమ్ముకోనీయండి కొనే agency ఒకటా రెండా? మేము స్పష్టంగా చెప్పదలచుకొన్నాము. 40 లక్షల టన్నులు ప్రభుత్వం కొని 80 లక్షల టన్నులు free trade కు అప్పజెప్పుతాము. 40 లక్షల టన్నుల ద్వారా 80 లక్షల టన్నుల ధరలు control చేస్తాము అని దంతాల కమిటివారు report తయారుచేశారు. 40 లక్షలకు 80 లక్షలు control చేయడం ఎక్కడైనా సాధ్యం అవుతుందా? వాళ్ళకు 3rd వరలిపెట్టి 1/3rd చేతులో పెట్టుకొని price ను control చేయడం అనేది అసాధ్యం. అందువల్ల దీనికి రెండు ఎజెన్సీలు అనేవి పనికిరావు రైతులకు సమమైన ధర ముట్టడం లేదని మన అందరికీ తెలుసు. తక్కువ rates కు వారు ఆకాలంలో అమ్ముకుంటున్నారు. ఇంకో నెలకో, రెండు నెలలకో ధాన్యం వస్తుంది అనగా వారు అమ్ముకుంటున్నారు రైతులు బాగుపడినా సంతోషించవచ్చు రైతులు బాగుపడడంలేదు రైతులకు సరైనటువంటి ధర గిట్టుబాటు కావడంలేదు ఎవరైతే hoard చేయగలుగుతున్నారో, కొన్నాళ్ళు నిలవపెట్టగలుగుతున్నారో వాళ్ళకు మాత్రమే ఈ లాభాలు ఈ ధరలయొక్క ప్రయోజనం వారు పొందుతున్నారు, ఆ ప్రయోజనాన్ని ఆపు చేయాలి అనేటట్లయితే, రైతాంగానికి ధరగిట్టుబాటు కావాలి అనేటట్లయితే వారికి reasonable price వారికి యివ్వాలి. అందులో సందేహం ఏమిలేదు వారికి reasonable price యివ్వకుండా, incentive లేకుండా వారిని produce చేయమంటే వారు చేయరు వారికి ఉత్సాహం లేకుంటే పంటలు పండించరు. పంటలు పండించే దానికి వారి ఖర్చు ఏమిటో అంచనావేసి ఎంత reasonable గా యివ్వాలో అంత నిర్ణయించండి అంతకంటె speculation ద్వారా పెంచే ధరలను తగ్గించి న్యాయమైన ధరలకు consumers కు యివ్వండి consumers కు యివ్వాలి అనేటట్లయితే ప్రభుత్వం చేతులలో ధాన్యం ఉండాలి Marketable surplus కోటి 20 లక్షల టన్నులు కాదు దేశంలో 8 కోట్ల టన్నులు పండుతూ ఉంటే కోటి 20 లక్షల టన్నులు marketable surplus అనే లెక్క కూడ సరైనది కాదని నా ఉద్దేశ్యం మనరాష్ట్రంలో 70 లక్షల టన్నులు పండితే 7, 8 లక్షల టన్నులు marketable surplus అంటున్నారు భారతదేశంలో కనీసం 1/8rd, 1/8 marketable surplus ఉంటుంది. దీనినంతా ప్రభుత్వం procure చేసి ఒక agency ద్వారా, corporation గాని, ప్రభుత్వం డైరక్టుగానే గాని marketable surplus ఏదైతే ఉంటుంటో—అది రైతులనుంచి కొనే agency ప్రభుత్వమే తప్ప private trade కాగూడదు. అయితే డబ్బు కావాలి Private trade కు డబ్బు ఎక్కడ నుంచి వచ్చింది. వారికి బ్యాంకులు అప్పు యివ్వడంలేదా? ఆ మాత్రం డబ్బు బ్యాంకులు ప్రభుత్వానికి యివ్వవా? పాయ్‌గారు చెప్పారు 35 లక్షల టన్నులను మేము procure చేయాలంటే రూ 250 కోట్లు కావాలి అని. కోటి 20 లక్షల టన్నులకు అయిదారు వందల కోట్లు, 700 కోట్లు కావలసిన అవసరం రావచ్చు. బ్యాంకుల దగ్గర డబ్బు ఉన్నది. దానికి వేరే మార్గాలు ఆలోచించవచ్చు అది ఆలోచించి private resources ఏవైతే ఉన్నాయో వాటిని tap చేయవచ్చు.

అందువలన, ప్రభుత్వమే కార్పొరేషన్ ద్వారాగాని నేరుగాగాని యీ మొనాపలీ పర్చేజెస్ చేయాలి వాటిని డిస్ట్రిబ్యూట్ చేయడంలో ఎన్ని చిన్న వర్తకుల సహాయం తీసుకోవచ్చు ప్రభుత్వంకూడా కొన్ని షాపుల్ని పెట్టవచ్చును హోల్ సేల్ ట్రేడ్ లో ప్రైవేటు వర్తకులను నిషేధించి ప్రభుత్వం యీ కొనుగోలు బాధ్యతను తీసుకుని, యీ విధంగా నేను యిందాకముందు చెప్పినట్లు చిన్న వర్తకుల సహాయం తీసుకుని, ప్రభుత్వమే షాపులు పెట్టి చేసినట్లయితే ప్రజలకు కొంతవరకు న్యాయం చేసినవారవుతారు. ఇంకొక విషయం కూడా యీ సందర్భంలో గమనించవలసి వున్నది. కొంతమంది శాసనసభ్యులు, అధికారులు కూడా ఒక భయాన్ని వ్యక్తం చేశారు గతంలో కంట్రోల్సువలన కలిగే ఉపద్రవానికి సంబంధించిన అనుభవం మనకు వున్నది. కంట్రోలు అనగానే ధాన్యమంతా బ్లాకు మార్కెట్లోకి పోతుంది అది గతంలో మనకున్న అనుభవం. ఎందువలన యీ విధంగా జరుగుతున్నది? ప్రభుత్వం యొక్క అసమర్థతవలననే జరుగుతున్నది. ప్రభుత్వం ధాన్యాన్ని ఉమ్మించడంలో ఎప్పుడైతే విఫలమైనదో అప్పుడే బ్లాక్ మార్కెటర్స్‌ను కూడా పట్టుకోవడంలో కూడా విఫలమవుతున్నది. అందువలననే యిటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నవి దానికిగాను ప్రభుత్వం మెషినరీని చాలా సమర్థవంతంగా, అవినీతికి పాల్పడకుండా ధైర్యంతో యీ కార్యక్రమాన్ని అమలు జరిగేవిధంగా చేయవలసివున్నది "నేను కొనుగోలుచేసి, సప్లయి చేయలేనేమో" అనే భయంవుంటే ప్రభుత్వమేమీ చెయ్యలేదు ఒకవేళ ప్రభుత్వం యీ రకమైన భయానికి లోనవుతున్నదని నేను అనుకుంటున్నాను, మెషినరీపై గానుక కాన్ఫిడెన్సు వుంటే ప్రభుత్వం తప్పకుండా యీ కార్యక్రమాన్ని అమలుజేయగలదు. ఫుడ్ కమిటీస్ పెట్టుకోవచ్చు, మెజారిటీ పార్టీ సహాయాన్ని తీసుకోవచ్చు, శాసనసభ్యుల సహాయాన్ని తీసుకోవచ్చు అనేక రూపాల్లో ప్రజలయొక్క సహకారం ద్వారా. ప్రభుత్వ మెషినరీని సరియైన పద్ధతులలో గేర్-ఆఫ్ చేస్తే యీ డిస్ట్రిబ్యూషన్ సాధ్యమవుతుంది ఆ దృష్టితోనే మేమీ తీర్మానాన్ని ప్రవేశపెట్టాము "మేమొక ఫేజ్డ్ ప్రోగ్రాం పెట్టుకున్నామని" మంత్రిగారు చెబుతున్నారు ఆఫేజ్డ్ ప్రోగ్రామేమీ ముందుకు పోయేదికాదు. అంతేకాదు. మొదటి పది లక్షల జనాభాను యింత, ఆ తర్వాత యీ విధంగా అనే పద్ధతికూడా విజయవంతమయ్యేదికాదు, అసలా మార్గంలో వెళ్ళడమే సరియైనది కాదు. మొట్టమొదట స్టాక్సునంతా స్వాధీనం చేసుకుని, అవి వున్న జనాభాకు ఎంతవరకు సరిపోతుందో ఆలోచించాలి. ఆ విధంగాచేస్తేనే మనం ఎంతవరకు స్వాధీనం చేసుకోగలుగుతున్నాము, యింకా ఎంతమంది జనానికి మనం పంపకం చేయవలసి వుంటుందనే విషయం తెలుస్తుంది కాబట్టి, యీ తీర్మానాన్ని ఇన్-ప్రిన్సిపుల్ కాంగ్రెస్ పార్టీవారు కూడా అంగీకరిస్తున్నారు కాబట్టి, దీనిని ఏకగ్రీవంగా అందరూ అంగీకరించాలని నేను చెబుతున్నాను. తద్వారా అందరి సహకారాన్ని తీసుకుని యీ కార్యక్రమాన్ని అమలు జరుపవచ్చునని చెబుతూ, యీ తీర్మానాన్ని అంగీకరించవలసిందిగా అభ్యర్థిస్తూ వెలువు తీసుకుంటున్నాను.

(శ్రీ పి. రాజగోపాలనాయుడు —అధ్యక్షా, రెండు వాక్యాలు చెప్పి ముగిస్తాను 1951 లో కంట్రోల్స్ తీసివేశారు. ఆ తరువాత, 51 నుండి 58 వరకు ధరలపెరుగుదలకు సంబంధించి, యితర విషయాలకు సంబంధించి లెక్కలు తీసిచూడండి. అప్పుడు, కమ్యూనిస్టులు, మేము అందరంకూడా మినిమమ్ ప్రైసెస్ ఫిక్స్‌చేయాలని పెద్ద ఆందోళన చేయడం జరిగింది 58 నుండి 61 వరకు డెఫిసిట్ ఫైనాన్సింగ్, మనీ సర్కులేషన్ ఇంక్రీజ్‌చేయడం వలన యీ ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఆ విషయం గమనించాలని చెబుతున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .—ఇందాకవారు లేకెస్టు ఫిగర్సు వున్నాయా అన్నారు అనికూడా యిస్తే సరిపోతుందనుకుంటాను ఈ సంవత్సరము గత సంవత్సరంకంటె రెండు మిలియన్‌టన్స్ అధికంగా పండింది అన్నారు ఇంకొక విషయం కూడా వున్నది

".. Thus, during July-December, 1964, the average rate of imports was about 616 thousand tonnes per month as compared to 427 thousand tonnes per month during the first half of 1964 The total imports during 1964 were 5,621 thousand tonnes of wheat and 644 thousand tonnes of rice as compared to 4,073 thousand tonnes of wheat and 493 thousand tonnes of rice imported during 1963 During January to March, 1965, about .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ —ఇంపోర్టుగూర్చి వారు అడుగలేదు.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ప్రొడక్షన్ పెరిగింది, కాని డిస్ట్రిబూషన్‌లో మాత్రం ఇన్‌ఎఫిషియంట్ కావడంవలన యీ పరిస్థితులు ఏర్పడుతున్నవని చెప్పడానికి యీ వివరాలు అందజేస్తున్నాను ఇందులో యింకొక్కపేరా మాత్రం చదివి వినిపిస్తాను.

" 1,258 thousand tonnes of wheat and 216 thousand tonnes of rice were imported Recently, the Governments of Australia and Canada made gifts of 150 thousand tonnes and 100 thousand tonnes of wheat respectively to enable this country to tide over the serious situation created by the strike of longshoremen in U S Gulf and Atlantic ports" అనికూడా వుంది. అందువల్ల ఈ సంవత్సరంకూడా పంట ఎక్కువగానే వున్నదని తెలియడానికే యిది తమకు చెబుతున్నాను

Mr. Deputy Speaker—I shall now put the resolution to vote

Sri P Rajagopala Naidu—In this resolution we are for paras (iii) and (v).

Mr. Deputy Speaker —The question is :

"This House hereby resolves to recommend to the Government of Andhra Pradesh to immediately take the following measures to alleviate the widespread distress of the people caused by the grave food crises :—

(i) the nationalisation of the wholesale foodgrains trade, the stoppage of all inter-state transactions in foodgrains on private account

(*ii*) statutory rationing in all major towns; the establishment of fair price shops at the rate of one per five hundred of the population,

(*iii*) all industrial, Government and Quasi-Governmental establishments must be compelled to set up fair price shops for their employees where foodgrains are supplied at subsidised rate,

(*iv*) in all deficit rural areas and small towns, the system of informal rationing must be forthwith introduced and an adequate number of fair price shops established,

(*v*) the immediate distribution of Banjar lands to the agricultural labourers and the conferring of patta where such land has been under cultivation so as to boost agricultural production"

The resolution was declared negatived

Sri Pillalamarri Venkateswarlu—We demand a division

The House then divided thus.

Ayes 13, Noes 65, Neutrals 3

The resolution was negatived

re NATIONALISATION OF ALL PRIVATE SCHEDULED BANKS

Sri A Ramachandra Reddy—I beg to move

"This House recommends to the Government to request the Government of India to immediately nationalise all private scheduled banks"

Mr Deputy Speaker—Resolution moved

(శ్రీ ఎ రామచంద్రా రెడ్డి—అధ్యక్షా, 'ఈ వ్యక్తిగత షెడ్యూల్డు బ్యాంకులను అన్నింటిని జాతీయం చేయవలసినదిగా భారతప్రభుత్వాన్ని కోరవలసినదిగా యీ ప్రభుత్వానికి మన సభవారు సిఫార్సు చేయుచున్నారు' అనే యీ తీర్మానమును నేను ప్రతిపాదిస్తున్నాను ఇది ఏ పార్టీకి సంబంధించిన తీర్మానం కాదు. మొత్తం దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించ వలయుననే ఉద్దేశంతో ప్రతిపాదింపబడుతున్నది. దీనిని అపోజిషన్ పార్టీవారు ప్రతిపాదించారనే సంకుచిత భావముతో చూడకుండా, ట్రెజరీ బెంచెస్ వారు దీనిని విశాల దృష్టితో స్వీకరించి, బలపరచాలని నేను మనవిచేస్తున్నాను,

డిప్యూటీస్పీకరుగారున్న మీరుకొన్ని రోజుల క్రిందట మొత్తం బ్యాంకులను జాతీయంచేయడం తప్ప యిప్పుడున్న సమస్యలు పరిష్కారం చేయడానికి వేరొక మార్గంలేదని ఒక ప్రకటనచేశారు ఆ ప్రకటనను శాసనసభ్యుల దృష్టికి తెస్తున్నాను 1948 లో పండిట్ నెహ్రూగారి అధ్వర్యాన ఒక కమిటీ ఏర్పడింది. వారు నాయకుడుగావుండి ఇందుకు స్ట్రాంగ్‌గా సిఫార్సుచేయడం జరిగింది. భారతదేశంలోవున్న మొత్తం షెడ్యూల్డు బ్యాంకులన్నిటినీ తక్షణమే జాతీయం చేయడం అవసరమనీ సిఫార్సుచేశారు. తరువాత, భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభలో ఒక తీర్మానంచేశారు. ఎ.ఐ.సి.సి సమావేశాలలో అనేక సందర్భాలలో మహాసభలలో పాల్గొన్న ప్రతినిధులు షెడ్యూల్డు బ్యాంకులను జాతీయం చేయాలని తీర్మానాలు చేశారు అంతేకాదు, పార్లమెంటు సభ్యురాలు సుభద్రాజోషి పార్లమెంటులో ఒక తీర్మానం ప్రతిపాదించింది. ఆ తీర్మానాన్ని స్వతంత్రపార్టీ

జనసంఘంవారు తప్ప తక్కిన ప్రతిపక్షాలన్నీ ఐక్యతతో బలపరిచాయి బెంగాల్ రాష్ట్ర శాసనసభకూడ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెసు కమిటీలలో అనేక కమిటీలు తీర్మానాలుచేశాయి దీని వెనుక యింత పెద్ద చరిత్రవుంది, దీనికి చాలా ప్రాముఖ్యతవుంది, కాబట్టి దీనిని జాతీయ సమస్యగా పరిగణించవలసిందని మొట్టమొదట మనవి చేస్తున్నాను 28-7-65 న మన కాన్సిలులోకూడా ఒక అనధికార తీర్మానం ఇందుగురించి ప్రవేశపెట్టబడింది అక్కడ ప్రతిపక్ష నాయకులు శ్రీ ముద్గం మొహాయుద్దీను గారు ప్రవేశపెట్టారు. దానిపైన మాట్లాడినవారు—ఆ మంత్రిగారు కూడ ఆ స్పిరిట్‌తో ఏకీభవిస్తానని పూర్తిగా బలపరుస్తూ మాట్లాడారు. దీనికి యింత పెద్ద చరిత్రవుందని ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను అది జ్ఞాపకం వుంచుకొని యీ తీర్మానాన్ని బలపరుస్తారని ఆశిస్తూ, అసలు విషయానికి వస్తాను

